
4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




నేడు నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 18 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 351/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## సీఎం రేవంత్ సింగపూర్ పర్యటన..!!

**ఐటీఈతో స్కిల్ యూనివర్సిటీ ఒప్పందం**

**ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్సిటీ ఉపయోగించుకోనుంది**

సీఎం రేవంత్‌రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో అక్కడి ఐటీఈతో(ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్) తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది.

**సింగపూర్:** సీఎం రేవంత్‌రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో అక్కడి ఐటీఈతో(ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్) తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్సిటీ ఉపయోగించుకోనుంది. ఈమేరకు స్కిల్ వర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం కుదిరింది. శుక్రవారం ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ భేటీలో పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకు... రూ.11,440 కోట్లు

## ప్యాకేజీ ప్రకటించిన కేంద్రం

**ప్యాకేజీ కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రానికి ధన్యవాదాలు**

- నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుంది
- నష్టాల నుంచి గట్టెక్కించేందుకు... సమగ్ర ప్రణాళికతో ముందుకు..
- రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం.. కేంద్రమంత్రి హర్షం వ్యక్తం

2లో




విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కింద కేంద్రం రు.11,440 కోట్లు కేటాయించిదని మంత్రి వెల్లడించారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.

**ఢిల్లీ:** విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరులూదింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో




ఉన్న కర్మాగారాన్ని పునరుజ్జీవింపజేయడానికి ముందుకొచ్చింది. ఇందుకోసం రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్యాకేజీకి గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన రోజు నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిలతో సమావేశమై కర్మాగారం పునరుజ్జీవంపై చర్చలు జరుపుతూ ఉన్నారు. ఇటీవల ప్రధానిని మరోమారు కలిసి విశాఖ ఉక్కుకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీనిపై విభిన్న కోణాల్లో చర్చించిన అనంతరం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీకి ఆమోదం తెలిపింది.

**నష్టాల నుంచి గట్టెక్కించేందుకు...** ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ ఉక్కు కర్మాగారం 2023-24లో

# విజృంభిస్తున్న విష జ్వరాలు..!

**అల్లాడుతున్న ప్రజలు..సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి..**


- ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలతో అధిక శాతం మంది బాధపడుతున్నారు
- జ్వరం తగ్గినా ఒళ్లు నొప్పులు మాత్రం త్వరగా తగ్గట్లేదు
- జ్వరం వచ్చిన రెండు రోజుల్లోనే బాధితులు నీరసిస్తున్నారు
- డెంగీ, మలేరియా లక్షణాలతో ఆసుపత్రుల్లో మరికొందరు..
- ప్రభుత్వం తక్షణం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలి
- విష జ్వరాలు బారిన పడటానికి కలుషిత నీరు కారణం..
- గ్రామస్తులు ఆరోపణలు...

కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని గొడవర్రు గ్రామంలో ప్రజలు గత నెల రోజులుగా జ్వరాలు, కీళ్లనొప్పులు, దగ్గు, జలుబుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఈ సమస్య నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఉంది. కేవలం గొడవర్రు గ్రామంలోని గౌడ బజార్ ఒక్కదానిలోనే సుమారు 50 మంది ఈ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు..

..2వ పేజీలో



కృష్ణా జిల్లాలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇంట్లో ఒకరు తర్వాత మరొకరు విషజ్వరాలతో అల్లాడుతున్నారు. ప్లేట్ లెట్స్ తగ్గిపోవడంతో నీరసించి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం,



## మరిన్ని సెంచరీలు కొట్టాలి

**నితీశ్‌కు రూ.25 లక్షల చెక్ అందజేసిన సీఎం చంద్రబాబు**

- భవిష్యత్‌లో అతను మరిన్ని సెంచరీలు కొట్టాలి
- విశేష ప్రతిభావంతుడైన మన యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి
- తెలుగు రాష్ట్రం నుంచి వెలుగులు విరజిమ్ముతున్న నిఖార్సైన ధ్రువతార నితీశ్ కుమార్
- తన ఆట ద్వారా ప్రపంచ వేదికపై భారత్ కు గర్వకారణంలా నిలిచాడు
- భారత్‌కు మరిన్ని విజయాలు సాధించి పెట్టాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ చంద్రబాబు ట్వీట్

2

ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టిన టీమిండియా క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించారు. భవిష్యత్‌లో అతను మరిన్ని సెంచరీలు కొట్టాలని సీఎం ఆకాంక్షించారు. నితీశ్ కుమార్ రెడ్డి వెంట అతని తండ్రి ముత్యాల రెడ్డి కూడా ఉన్నారు.

## నిషేధిత జాబితా నుంచి తొలగించిన భూములపై..

# అధ్యయనానికి మంత్రుల కమిటీ

## కేబినెట్ సమావేశంలో ఆమోదించిన అంశాలు..

- ధాన్యం కొనుగోలుకు రూ.700 కోట్లు రుణం తీసుకోవడంపై ఆమోదం
- ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వ హామీ ప్రతిపాదనకు ఆమోదం
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఆమోదం
- గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆర్‌టీజీఎస్ ఏర్పాటుకు ఆమోదం
- తోటపల్లి బ్యారేజీపై మినీ హైడల్ ప్రాజెక్టుల నిర్మాణాలకు ఆమోదం
- కడప జిల్లా సీకేదిన్నెలో 2,595 ఎకరాల బదిలీకి స్టాంప్ డ్యూటీ మినహాయింపుకు ఆమోదం
- అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రతిపాదనలకు ఆమోదం
- ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనపై కేబినెట్ ఆమోదం
- విద్యుత్ సుంకంలో టారిఫ్‌ల తగ్గింపును మార్చి వరకు పొడిగిస్తూ ఆమోదం
- 62 నియోజకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ఆమోదం



**నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయించింది.**

**అమరావతి :** నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. వైకాపా హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. వచ్చే కేబినెట్ భేటీలోపు భూముల అవకతవకలపై నివేదిక ఇవ్వాలని ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని సత్యసాయి, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో నిషేధిత జాబితా నుంచి భారీగా భూములు తొలగించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

**పేదలకు ఇళ్ల స్థలాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి: సీఎం...** వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రారంభంలోనే పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. కేబినెట్ భేటీ అనంతరం పలు రాజకీయ అంశాలపై చంద్రబాబు చర్చించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాల అమలుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు చొప్పున ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం, రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమవుతాయని సీఎం వెల్లడించారు.

# విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు..

**(మొదటిపేజి తరువాయి)** రూ.4,848.86 కోట్లు, 2022-23లో రూ.2,858.74 కోట్ల నష్టాన్ని మూటగట్టుకొంది.




వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో స్టీల్ ప్లాంట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్లాంటును సందర్శించారు. ప్లాంటు నిలదొక్కుకోవడానికి రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ ఎంపీ శ్రీభరత్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నేతలు ఆయనకు విన్నవించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర ఉక్కుశాఖ ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద.. జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరకుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్ల చొప్పున రెండు విడతల్లో సాయం చేసింది.

**సమగ్ర ప్రణాళికతో ముందుకు..** వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పుల భారం, తగినంత ముడిసరకు లేకపోవడం, కోర్టు ఎటాచ్‌మెంట్లు, ఇన్‌సాల్వెన్సీ ప్రొసీడింగ్స్‌తో విశాఖ ఉక్కు కర్మాగారం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. వీటిని తీర్చడంతోపాటు భవిష్యత్తులో తలెత్తే కష్టాల నుంచి తప్పించడానికి ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇదివరకే పార్లమెంటు స్థాయీసంఘానికి చెప్పింది. దానిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆ సంఘం పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది. దాని ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఈ ప్యాకేజీకి ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది.

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం...** విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కింద కేంద్రం ?11,440 కోట్లు కేటాయించదని మంత్రి వెల్లడించారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు..!

**(మొదటిపేజి తరువాయి)** ఒళ్లనొప్పులు వంటి లక్షణాలతో అధిక శాతం మంది బాధపడుతున్నారు. జ్వరం తగ్గినా ఒళ్లు నొప్పులు మాత్రం త్వరగా తగ్గట్లేదు. జ్వరం వచ్చిన



రెండు రోజుల్లోనే బాధితులు నీరసిస్తున్నారు. డెంగీ, మలేరియా లక్షణాలతో మరికొందరు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం డెంగీ, మలేరియా కంటే విష జ్వరాలు వేధిస్తున్నాయి. జిల్లాలో వివిధ ఆసుపత్రులను పరిశీలించగా జ్వరపీడితులు అధికంగా కనిపించారు. ప్రభుత్వ వైద్య సిబ్బందికి ఈ సమస్య గురించి తెలియజేసినా సాధారణ మందులతోనే కాలం వెళ్లదీస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. అంతేకాక ఇక్కడ పని చేసే వైద్య సిబ్బంది తగిన విధంగా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఒక్కొక్కరు 20 నుంచి 30 వేల రూపాయలు ఖర్చు పెట్టామని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో విష జ్వరాలు బారిన పడటానికి కలుషిత నీరు కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. ప్రభుత్వం ఇప్పటికైనా డ్రైనేజీ , మంచినీటి పైప్ లైన్ లకు మరమ్మత్తులు చేసి జ్వరాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## దక్షిణ కొరియా విమాన ప్రమాద ఘటన..

**ఇంజిన్‌లో పక్షి ఈకలు**


దక్షిణ కొరియాలో ఇటీవల జెజు ఎయిర్ విమానం డిసెంబర్ 29న ల్యాండ్ అవుతూ రక్షణ గోడను ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 179 మంది మృతి చెందారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలపై పలు ఊహాగానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన జరగడానికి నాలుగు నిమిషాల ముందు బ్లాక్‌బాక్స్ పని చేయకపోవడం పలు అనుమానాలకు దారితీసింది. దీంతో అసలు కారణం ఏమిటనే విషయంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈక్రమంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. దర్యాప్తు సమయంలో ఆ విమానం రెండు ఇంజిన్లలో పక్షి ఈకలు, రక్తం ఉన్నట్లు అధికారిక వర్గాలు గుర్తించాయి. విమానం పక్షిని ఢీకొనడం వల్లే ప్రమాదం జరిగిఉంటుందా అనే ప్రశ్నలు పునరావృతమవుతున్నాయి. కాగా, ఈ వార్తలపై దక్షిణ కొరియా రవాణా మంత్రిత్వశాఖ నుంచి ఎటువంటి స్పందన లేదు. డిసెంబర్ 29న ముయాన్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై ల్యాండింగ్ సమయంలో విమానం (7c2216) అదుపుతప్పి రక్షణగోడను ఢీకొట్టింది. దీంతో భారీగా మంటలు చెలరేగి విమానం పేలిపోయింది. ఈ ప్రమాదంలో 179 మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు తెలిపారు. బ్యాంకాక్ నుంచి ముయాన్‌కు వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. విమానం రన్‌వేపై అత్యవసరంగా దిగే సమయంలో ల్యాండింగ్ గేర్ పని చేయకపోవడంతో అది బాడీ పైనే బెల్లీ ల్యాండింగ్ చేసిందని అధికారులు పేర్కొన్నారు. అప్పటికే ఒక ఇంజిన్‌ను పక్షి ఢీకొనడంతో దానిలో శక్తి కూడా గణనీయంగా తగ్గిందని.. అందువల్లే ల్యాండ్ అయ్యాక నియంత్రణ కోల్పోయి ముందుకు దూసుకెళ్లి కాంక్రీట్ గోడను ఢీకొట్టిందని తెలిపారు. దర్యాప్తులో అధికారులు యాంత్రిక, ప్రొసీజర్ సమస్యలను గుర్తించినట్లు ది టైమ్స్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా ఎయిర్ క్రాఫ్ట్ థ్రస్ట్ రివర్సర్స్, ఫ్లాప్స్, స్పీడ్‌బ్రేక్స్ వంటివి పూర్తిస్థాయిలో పని చేయలేదని చెబుతున్నారు. మరోవైపు ఏవియేషన్ నిపుణుడు జెఫ్రీ థాంప్సన్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా లేకుండానే విమానం నేల పైకి దిగడానికి అనుమతించినట్లుందన్నారు.

# నేడు నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

**చివరి నిమిషంలో ఈ తప్పులు చేయొద్దు**

**జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు శనివారం (జనవరి 18) దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇప్పటికే హాల్ టికెట్లు విడుదల చేయగా.. పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రేపు ఉదయం 11 గంటలలోపు విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవల్సి ఉంటుంది..**

**అమరావతి :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ చదువు అందించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాల్లో యేటా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. యేటా ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షను ఈ ఏడాది రెండు విడతల్లో నిర్వహించనున్నారు. తొలి విడత జనవరి 6వ తేదీన,




రెండో విడత ఏప్రిల్ 6వ తేదీన నిర్వహించనున్నారు. అయితే ఈ ఏడాది జనవరి 18వ తేదీన నిర్వహిస్తున్న పరీక్షకు ఇప్పటికే హాల్ టికెట్లు కూడా విడుదలవగా.. శనివారం దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నవోదయ ప్రవేశ పరీక్ష జరగనుంది. జనవరి 18వ తేదీ ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు దేశ వ్యాప్తంగా ఈ పరీక్ష జరగనుంది. ఇప్పటికే పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా 27 రాష్ట్రాలతోపాటు 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 653 జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. పరీక్ష రెండు విడతలుగా నిర్వహించినప్పటికీ వీటన్నింటిలో ఆరో తరగతి ప్రవేశాలు మాత్రం ఒకేసారి జరుగుతాయి.

**పరీక్ష రాసే విద్యార్థులకు ముఖ్య సూచనలు..** పరీక్ష రాసే విద్యార్థులు తప్పనిసరిగా రెండు హాల్ టికెట్లు డౌన్‌లోన్ చేసుకోవాలి. 2 హాల్ టికెట్లపై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి సంతకం ఉండాలి. ప్రధానోపాధ్యాయుడు సంతకం చేసిన ఒక హాల్ టికెట్? ఇన్విజిలేటర్‌కు అందించాలి. ఇది ఆఫ్‌లైన్ పరీక్ష కాబట్టి బ్లాక్ లేదా బ్లూ కలర్ పెన్నుతోనే పరీక్ష రాయాలి. విద్యార్థులు తమ వెంట ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోకి తీసుకురాకూడదు. గంట ముందుగా విద్యార్థులు ఎగ్జామ్? సెంటర్?కి చేరుకోవాలి. విద్యార్థులందరూ ఉదయం 10.45 గంటలలోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. 11 గంటల తర్వాత గేట్లు మూసివేస్తారు. ఒక్క నిమిషం అలస్యమైనా పరీక్ష కేంద్రంలోపలికి అనుమతించరు. పరీక్ష రేసే సమయంలో ప్రతి ప్రశ్నను రెండుసార్లు చదివి, అర్థం చేసుకుని ఆ తర్వాత సమాధానం గుర్తించాలి. ఒక ప్రశ్నపై ఎక్కువ సమయం వృథా చేయకూడదు. ప్రశ్న కఠినంగా అనిపిస్తే తర్వాత ప్రశ్నకు వెళ్లాలి. ముందు తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించి, ఆ తర్వాత తెలియని ప్రశ్నలను గుర్తించాలి.

**పరీక్ష విధానం ఇలా..**

నవోదయ ఎంట్రెన్స్? ఎగ్జామ్? ప్రశ్నపత్రంలో మొత్తం 80 ప్రశ్నలకు 100 మార్కులు కేటాయిస్తారు. ప్రతీ ప్రశ్నకు 1.25 మార్కులు ఉంటాయి. మెంటల్ ఎబిలిటీ విభాగంలో 40 ప్రశ్నలకు 50 మార్కులకు, అర్థమెటిక్ విభాగం నుంచి 20 ప్రశ్నలకు 25 మార్కులకు, ల్యాంగ్వేజ్ టెస్ట్ విభాగం నుంచి 20 ప్రశ్నలకు 25 మార్కులు చొప్పున కేటాయిస్తారు.

# ‘మరిన్ని సెంచరీలు కొట్టాలి’..

**నితీశ్‌కు రూ. 25 లక్షల చెక్ అందజేసిన సీఎం చంద్రబాబు... భవిష్యత్‌లో అతను మరిన్ని సెంచరీలు కొట్టాలి**

**విశేష ప్రతిభావంతుడైన మన యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి...తెలుగు రాష్ట్రం నుంచి వెలుగులు విరజిమ్ముతున్న నిఖార్సైన ధ్రువతార నితీశ్ కుమార్**

**తన ఆట ద్వారా ప్రపంచ వేదికపై భారత్ కు గర్వకారణంలా నిలిచాడు...భారత్‌కు మరిన్ని విజయాలు సాధించి పెట్టాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ చంద్రబాబు ట్వీట్**

**ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టిన టీమిండియా క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించారు. భవిష్యత్‌లో అతను మరిన్ని సెంచరీలు కొట్టాలని సీఎం ఆకాంక్షించారు. నితీశ్ కుమార్ రెడ్డి వెంట అతని తండ్రి ముత్యాల రెడ్డి కూడా ఉన్నారు.**

ఆస్ట్రేలియా పర్యటనలో అంచనాలకు మించి రాణించిన ఆంధ్రా కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలిశాడు. గురువారం (జనవరి 17) తన తండ్రి ముత్యాల రెడ్డితో కలిసి ఉండవల్లికి వచ్చిన నితీశ్ చంద్రబాబు నాయుడును కలిశాడు. ఈ సందర్భంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ గతంలో ప్రకటించిన రూ. 25 లక్షల చెక్ ను చంద్రబాబు చేతుల మీదుగా అందుకున్నాడు నితీశ్. ఆస్ట్రేలియా పర్యటనలో సెంచరీ కొట్టినందుకు ఏసీఏ ఈ నజరానా ప్రకటించింది. గురువారం ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆ నజరానా చెక్ ను నితీశ్ కుమార్ రెడ్డికి అందించారు. టీమిండియా క్రికెటర్ తో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు చంద్రబాబు.



రాబోయే రోజుల్లో ఈ తెలుగు క్రికెటర్ మరిన్ని సెంచరీలు కొట్టాలని ఆకాంక్షించారు. ‘విశేష ప్రతిభావంతుడైన మన యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డిని కలిశాను. తెలుగు రాష్ట్రం నుంచి వెలుగులు విరజిమ్ముతున్న నిఖార్సైన ధ్రువతార నితీశ్ కుమార్. తన ఆట ద్వారా ప్రపంచ వేదికపై భారత్ కు గర్వకారణంలా నిలిచాడు. నితీశ్ కెరీర్ ను తీర్చిదిద్దడంలో అతనికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న తల్లిదండ్రులను అభినందించాను. రాబోయే సంవత్సరాల్లో నితీశ్ మరిన్ని సెంచరీలు కొట్టాలి. భారత్ కు మరిన్ని విజయాలు సాధించి పెట్టాలని ఆకాంక్షిస్తున్నాను’ అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఢిల్లీలో బీజేపీని గెలిపించేందుకు
# కాంగ్రెస్ కుట్ర..!

**కేటీఆర్ కీలక వ్యాఖ్యలు**

**ఢిల్లీలో బీజేపీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చే హామీలను ఢిల్లీ ఓటర్లు నమ్మొబోరని వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణలో ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. అటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదన్నారు.**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు కాంగ్రెస్ కుట్రపన్నిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మహారాష్ట్ర హర్యానాలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదన్నారు. మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీలు నమ్మి మోస పోయారని అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పింది ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. తాము రేవంత్ రెడ్డిని కాదు తిట్టేది.. ఇచ్చిన హామీలను పట్టించుకోని రాహుల్ గాంధీనని వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్‌లో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం టాయిలెట్ ట్యాక్స్ పెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఢిల్లీ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికలు పూర్తి కాగానే రైతు బంధు పథకాన్ని పూర్తిగా ఎత్తి వేసే అవకాశముందన్నారు. ఏసీబీ ,ఈడిలు ఫార్ములా ఈ కేసులో విచారణ పేరుతో టైం పాస్‌లు చేస్తూనే ఉంటాయన్న కేటీఆర్.. సీఎం రేవంత్‌కి దమ్ము ఉంటే లై డిటెక్టర్ పరీక్షకు రావాలని ఛాలెంజ్ చేశారు. ఫార్ములా ఈ కేసులో ఒక్కొక్క లాయర్ కి రూ.50 లక్షలు ఇస్తున్నారని.. తనపై పెట్టె లాయర్ల ఖర్చు పేదలకు ఇచ్చి హామీలు అమలు చేయొచ్చన్నారు. లై డిటెక్టర్ పరీక్ష చేస్తే ఎవరిది తప్పో తేలిపోతుందని.. దీనికి కేవలం రూ.10 లక్షలు అవుతుందన్నారు. ఫార్ములా ఈ విషయంలో తాను మంత్రిగా నిర్ణయాలు తీసుకున్నట్లు ఏసీబీ, ఈడీలకు చెప్పానని.. ప్రొసీజర్ తప్పు అని నేను ఎక్కడ అనలేదన్నారు. అధికారులు కూడా కరెక్ట్ గా ఫాలో అయ్యారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఫార్ములా ఈ కేసుతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టైం పాస్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**రేవంత్ విదేశీ పర్యటనలతో ఒరిగేదేమీ లేదు- కేటీఆర్...** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని కేటీఆర్ అన్నారు. గత విదేశీ పర్యటనలో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకి వచ్చినట్లు చెప్పుకున్నారని గుర్తుచేశారు. అయితే రాష్ట్రానికి ఒక్క 40 పైసలు పెట్టుబడి కూడా రాలేదన్నారు. తాను తెలంగాణలో ఎన్ని పరిశ్రమలు తెచ్చానో చెబుతా..కాంగ్రెస్ ప్రభుత్వం గత వన్ ఇయర్‌లో ఎన్ని పరిశ్రమలు తెచ్చిందో చెప్పగలదా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై స్పందిస్తూ.. మణిపూర్‌లో పార్టీ మరిన ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ వాళ్ళు కొట్లాడారని గుర్తుచేశారు. హైకోర్ట్ తీర్పుని కూడా స్పీకర్ ఫాలో కావడం లేదన్నారు. ఈ సంవత్సరంలో పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంపై దృష్టి పెట్టడం మంచిదన్నారు. కాంగ్రెస్ అవినీతిపై చిత్తశుద్ధి ఉంటే అమృత్ స్కామ్‌పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని సవాల్ చేశారు.

# శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్..


**వచ్చే నాలుగేళ్లలో నిర్మాణం పూర్తి!**

**ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న ఇస్రోకు చెందిన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో రూ. 3,985 కోట్లతో మూడో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇస్రో నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికల్స్ కోసం శ్రీహరికోటలో లాంచ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయడం, రెండవ లాంచ్‌ప్యాడ్‌కు స్టాండ్‌బై లాంచ్‌ప్యాడ్‌గా మద్దతునివ్వడం లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌కు కేబినేట్ ఓకే చెప్పింది..**



**శ్రీహరికోట :** దేశ అంతరిక్ష వ్యవస్థలో మౌలిక సదుపాయాలకు కేంద్రం పెద్ద పీట వేస్తుంది. దీనిలో భాగంగా తాజాగా మరో కీలక నిర్ణయానికి కేంద్ర కేబినెట్ అమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్నటువంటి ఇస్రోకి చెందిన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో మూడో లాంఛ్ ప్యాడ్‌ను నిర్మించే ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో భారత స్పేస్ రీసెర్చ్ డెవలప్మెంట్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. శ్రీహరి కోటలో మూడో లాంచ్ ప్యాడ్‌ని 48 నెలల (నాలుగేళ్లు) వ్యవధిలో నిర్మించడానికి మొత్తం రూ.3984 కోట్ల బడ్జెట్ వెచ్చించిందన్నారు. ఈ మేరకు గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో సభ తీర్మానించినట్లు వెల్లడించారు. శ్రీహరికోటలోని ఇస్రోలో అంతరిక్ష నౌకల లాంచ్‌కి అన్నివిధాలుగా సరిపోయే విధంగా మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఇస్రో ప్రయోగ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికల్స్ (%చీ+ూం%)కి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం శ్రీహరికోటలో రెండు లాంచ్ ప్యాడ్లు అందుబాటులో ఉన్నాయి. వీటికి బ్యాకప్‌గా 3వ లాంచ్ ప్యాడ్‌ని ఉపయోగించనున్నారు. న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్(ఎన్‌జీఎల్‌వీ) ప్రోగ్రామ్ సహా ఇస్రో భవిష్యత్తు మిషన్‌లకు మూడో ప్యాడ్ ఎంతో సహాయకారి కానుంది. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్)ను నెలకొల్పడం, 2040 నాటికి చంద్రుడిపైకి మానవ సహిత యాత్ర చేపట్టాలనే బృహత్ లక్ష్యాలు ప్రస్తుతం ఇస్రో ముందున్నాయి. అందుకే వచ్చే 25, 30 ఏళ్ల అవసరాలను తీర్చేలా ప్రణాళికలు రూపొందిస్తుంది.

## బీదర్ ఘటన మరువకముందే.. కర్ణాటకలో
# పట్టపగలే బ్యాంకు దోపిడీ





**మంగళూరు:** కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీకి పాల్పడి అక్కడ ఇద్దరిపై కాల్పులు జరిపిన ఘటన మరువకముందే కర్ణాటకలో శుక్రవారం మధ్యాహ్నం మరో దోపిడీ జరిగింది. దక్షిన కన్నడ జిల్లాలోని ఉల్లాల్ కేసీ రోడ్డులో ఉన్న ఓ బ్యాంకులోకి పట్టపగలే దోపిడీ ముఠా ప్రవేశించింది. బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులను తుపాకులతో బెదిరించిన ముఠా సభ్యులు.. భారీ మొత్తంలో నగదు, బంగారం దోచుకొని పరారయ్యారు. ఫియట్ కారులో వచ్చిన ఐదుగురు దుండగులు ఈ దోపిడీకి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దోపిడీ తర్వాత దుండగులు మంగళూరు వైపు పరారైనట్లు తెలుస్తోంది.

## పులివెందులలో తెదేపా ఎమ్మెల్సీ
# సతీమణి ఉమాదేవి ధర్నా



**పులివెందుల జనవరి 17 సూర్య న్యూస్:** నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రేషన్ డీలర్లకు సంబంధిత రాత పరీక్ష జరుగుతుంది, వేంపల్లికి చెందిన ప్రకాష్ అనే వ్యక్తిని కొంతమంది కిడ్నాప్ చేయడంతో ఆ వ్యక్తి రాత పరీక్షకు హాజరు కాలేదు, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి ధర్నాకు దిగారు, ఈ విషయం తెలుసుకున్న దుండగులు ప్రకాష్ ను పులివెందులలోని పరీక్ష కేంద్రం వద్ద విడిచిపెట్టి వెళ్లారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా
# చర్యలు తీసుకోవాలి



**కొడవలూరు జనవరి 17 సూర్య న్యూస్** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి కి వినతి పత్రం అందించిన టిడిపి నాయకులు. సర్వే నెంబర్ 256 గల 42 సెంట్లు,మరో వద్ద 72 సెంట్లు గ్రామకంఠం ఆక్రమించారంటూ తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ని కలసి వినతి పత్రం అందించిన స్థానిక టిడిపి నాయకులు జడ్పీ హైస్కూల్ వద్ద, కె,ఎస్,ఆర్,ఎం కాలేజీ వద్ద ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకి గురైందని తెలిపారు.దీని మీద చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చెయ్యాలి అని ఆమెను కోరారు. చాలా ఆక్రమణలు మా దృష్టిలో ఉన్నాయి.ఒకటొకటిగా ఎమ్మార్వో, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతాము.తిరిగి ఆ స్థలాలు ప్రభుత్వానికి చెందేలా టిడిపి నాయకులు అందరం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 20 తేది నుండి ఫిబ్రవరి 2 వరకు
# కుష్టి వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం

**ప్రొద్దుటూరు జనవరి 17 సూర్య న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈ నెల ఇరవై నుండి ఫిబ్రవరి నెల రెండో తేదీ వరకు జరుగు



సందర్భంగా కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ హనీఫ్ బాబా ఆధ్వర్యంలో ఆశా ఆరోగ్య కార్యకర్తల కు శిక్షణ ఇవ్వడం జరిగింది.ప్రతి కుటుంబాన్ని సందర్శించి చర్మం పై స్పర్శ లేని మచ్చలు పొడలు ఉంటే వారిని,చర్మం పై పాలి పోయిన లేక రాగి రంగు లో పొడలు మచ్చ లు ఉన్న వారిని గుర్తించాలని వైద్యాధికారి పేర్కొన్నారు.ఇంకా మాట్లాడుతూ ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే కు వచ్చినప్పుడు ప్రజలు అనుమానిత లక్షణాలు ఉంటే చూపించుకోవాలి. యం. డి. టీ మందులతో కుష్టు వ్యాధి నయం అవుతుంది అని,అందరూ కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. సర్వే కు కావలసిన మెటీరియల్ ను ఆశా కార్యకర్తల కు అందించారు.ఈ కార్య క్రమం లో సీ హె చ్ ఓ కృష్ణమ్మ , సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

# పుష్యమాస వక్రతుండ సంకష్ట హర చతుర్థి


**కాకినాడ బ్యూరో జనవరి 17సూర్య న్యూస్** కాకినాడ భోగిగణపతి పీఠంలో 12వ చతుర్థి మాసోత్సవం వైభవంగా జరిగింది. సుప్రభాత వేళలో 30మంది చతుర్థి ఉపవాసకులు



సిద్ధి బుద్ధి సమేతంగా బాల గణపతి విగ్రహాన్ని మంగళ వాయిద్యాలతో ఊరేగించి నగర సంకీర్తన చేశారు. యాపిల్ పుష్పాలతో పాలవెల్లిని అలంకరించి పసుపు కొమ్ములతో గణేశుని పూజించారు. చంద్రోదయ వేళ లక్ష వత్తుల హారతి అర్ఘ్యం ఉపవాస దీక్షలు విరమించిన ఆరాధకులకు అల్పా హారం పసుపు కుంకుమ రవిక గాజులు ప్రదానం జరుగుతుంది. భోగి రోజున గణపతిని అభిషేకించిన ధాన్యాన్ని భక్తులకు అందజేస్తున్నారు. వాటిని మట్టిలో నాటి అంకురించిన నారును నిత్య గరిక పూజకు అందించాలని కోరారు. స్వయంగా గరికను సమర్పించడం ఉత్కృష్ట వైభవమని పీఠం తెలియజేసింది.

## మానవతా దృక్పథంతో...
# సేవలు అందించాలి

**కాకినాడ బ్యూరో జనవరి 17సూర్య న్యూస్** ప్రాణాంతకం వ్యాధిగ్రస్తులకు వైద్య పరంగా చికిత్స అందించడంతోపాటు మానవతా దృక్పథంతో సేవలు అందిస్తే వారిలో ధైర్యం




నెలకొంటుందని ప్రకృతి వైద్యులు డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు కార్యాలయంలో బసవరాజు సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు మనకోసం అపారమైన సంపదను ప్రసాదించి నా లోబత్వం ప్రధాన శత్రువుగా దాతృత్వాన్ని అడ్డుకుంటుందని ఇది తగదని అన్నారు. ప్రతి నెల ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్న బసవరాజు సేవా తత్పరత అభినందనీయమని శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, శ్రీవాణి, ప్రసాద్ నాయుడు ,రేలంగి బాపిరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల అభివృద్ధికి అవసరమైన...
# నిధుల మంజూరుకు కృషి చేస్తా : పుట్టా మహేష్ కుమార్

### చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి సమీక్షించిన ఏలూరు ఎంపీ


**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి 17సూర్య న్యూస్** మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఏలూరు క్యాంపు కార్యాల యంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి చింతలపూడి, జంగారెడ్డిగూడెంల మున్సిపల్ కమిషనర్లతో ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఎంపీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రూ.12 కోట్ల ఆదాయం కలిగిన జంగారెడ్డి గూడెం మున్సిపాలిటీని గ్రేడ్ –2 నుంచి గ్రేడ్ –1 గా వర్గోన్నతి కల్పించాలని పంపిన నివేదిక ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని కమిషనర్ కె.వి రమణ ఎంపీ మహేష్ కుమార్ కు వివరించారు. అనంతరం ఎంపీ మహేష్



కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సాధ్యమైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం మున్సి పాలిటీలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణానికి రూ. 80 కోట్లతో, సెంట్రల్ లైటింగ్, పార్కుల అభివృద్ధి, ఇతరత్రా పనులు చేపట్టేందుకు రూ.50 కోట్లు, చింతలపూడి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ.42 కోట్లు, కొయ్యల గూడెం నగర పంచాయతీలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ స్పష్టం చేశారు.

## పగిడిరాయి లో గ్రామ దేవతల దేవర ఉత్సవాలకు
# మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు ఆహ్వానం

**తుగ్గలి జనవరి 17 సూర్య న్యూస్ :** మండలం పరిధిలోని పగిడిరాయి గ్రామంలో ఈనెల 21, 22 తేదీలలో జరుగుతున్న గ్రామ దేవత ల దేవర ఉత్సవాలు కు మాజీ ఎమ్మెల్యే



శ్రీదేవమ్మ కు గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు బోడిబండ హనుమంతు ఆహ్వాన పత్రాన్ని శుక్రవారం కర్నూల్ పట్టణంలో ఆమె నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు బోడిబండ హనుమంతు మాట్లాడుతూ తమ గ్రామంలో 5 సంవత్సరాల తర్వాత జరుగుతున్న గ్రామ దేవతల దేవర ఉత్సవాల కు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.అందుకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ దేవర ఉత్సవాలకు హాజరవుతానని తెలిపినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాహన డ్రైవర్లు ప్రశాంత మనసుతో
# విధులు నిర్వహించాలి

### వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వి ప్రసాద్




**పులివెందుల జనవరి 17 సూర్య న్యూస్ :** వాహనాలు నడిపే డ్రైవర్లు అందరు కూడా ప్రశాంత మనసుతో తమ విధులు నిర్వహించాలని, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, బివి, ప్రసాద్ అన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న ఆర్టీసీ గ్యారేజ్ లో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు తమ వాహనాలను నిర్లక్ష్యంగా నడపకుండా అలాగే ఓవర్టేక్ చేరాదన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డి ఎం రామకృష్ణ, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రకాష్ ను కిడ్నాప్ చేయడం దారుణం :భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల జనవరి 17 సూర్య న్యూస్:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం జరుగుతున్న డీలర్ షాప్ అర్హత పరీక్ష రాయడానికి వేంపల్లి నుంచి పులివెందులకు వస్తున్న, ప్రకాష్ ను కిడ్నాప్ చేయడం దారుణమని, తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇలాంటి దారుణాలు చేస్తుందని ప్రజలందరూ కూడా వైసిపిని ఓడించి టిడిపికి పట్టం కట్టారని, కానీ ఇక్కడ పులివెందులలో మన పార్టీ నాయకులు కూడా అదే రీతిలోనే వ్యవహరించడం సరికాదు, అని ప్రజల కోసం మనం పని చేయాలని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ లో ఏ కార్యకర్తకి కష్టం వచ్చిన వెనుకాడనని, కార్యకర్తలను కాపాడుకోవడం మా బాధ్యత అని ఉమాదేవి అన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సూపర్వైజర్ రంగస్వామి, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆస్పరి సాయిబాబా

**దేవనకొండ(రూరల్ ), జనవరి 17 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బేతపల్లి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సూపర్వైజర్ రంగస్వామి, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆస్పరి సాయిబాబాలు వైద్య సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా బేతపల్లి గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిలో ఉన్న లార్వాను నిర్మూలించడం జరిగినదన్నారు. ఈ సందర్భంగా దోమల వల్ల కలుగు వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా విషజ్వరాల పట్ల పల్లెల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి ఉచిత మందులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 20వ తేదీనుంచి కుష్టు వ్యాధి సర్వే సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినదన్నారు.ఎవరికైనా వంటిపై బంగారు రంగు మచ్చలు, కనుబొమ్మలు రాలిపోవడం తదితర లక్షణాలను గుర్తించినట్లయితే సమీపంలోని వైద్య సిబ్బందిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కుష్టు వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందని కావున ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. ఏఎన్ఎం రాధాబాయి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నట్లు వారు తెలిపారు.








## నా విజయం వెనక కార్యకర్తల
# కృషి ఎంతో ఉంది... నల్లమిల్లి

**బిక్కవోలు జనవరి17 సూర్య న్యూస్:** జిల్లా లోని అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శాసనసభ ఎన్నికలలో ఘన విజయం సాధించడంతో మహేంద్రవాడ గ్రామ టిడిపి నాయకులు పడాల రామారెడ్డి మొక్కుకున్న 1216 కొబ్బరికాయల మొక్కును చెల్లించుకుని,స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు అనంతరం బిక్కవోలులో శ్రీ సత్తెమ్మ అమ్మ వారి దేవస్థానంలో శ్రీ సత్తెమ్మ జాతర మహోత్సవం సందర్భంగా పవిత్ర గోదావరి జలాలతో 108 బిందెలతో అమ్మవారి మూలవిరాట్ హరిద్ర జలాభిషేకం చేసి, శ్రీ సత్తెమ్మ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అండదండలతోనే నేను ఘన విజయం సాధించాలని ఇటువంటి కార్యకర్తలను పొందినందుకు నేను గర్వపడుతున్నానని కార్యకర్తల కోసం వారి యోగక్షేమాలను చూసుకోవలసిన బాధ్యత నాకు ఎంతైనా ఉందని తప్పక నా బాధ్యతను నిర్వహిస్తానని అందులో భాగంగానే ఈరోజు నా కార్యకర్తలు మొక్కుకున్న మొక్కులను చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల ఎన్ డి ఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# ఆరోగ్యానికి మించిన సంపద లేదు

### గుంతకల్లు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్

### ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**గుంతకల్లు జనవరి 17 సూర్య న్యూస్ :** పట్టణంలోని ధోనిముక్కల రోడ్డు నందు గల ఉన్న మిస్పా ప్రార్థన మందిరం నందు పాస్టర్ జె.మోషే, సిస్టర్ జె.కుమారి ఆధ్వర్యంలో అనంతపురం కిమ్స్ సవీరా హాస్పిటల్ వైద్యులచే ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు పట్టణ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ %ూ%.హరిప్రసాద్ యాదవ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పేదరికం విద్య సామాజిక చైతన్యంతో పాటు మనం నివసించే ప్రదేశం భౌతిక వాతావరణం వంటి పలు అంశాలు ఆరోగ్యం పై ప్రభావం చూపుతాయని ప్రతి ఒక్కరు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం గుండె వైద్యనిపుణులు రామ్ కుమార్ కంటి వైద్యనిపుణులు కరిష్మా 400 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పర వినోద్, క్యాంప్ ఆర్గనైజర్ రమేష్,రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ అంజి, తదితరులు పాల్గొన్నారు.





## సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న
# ప్రత్యేక అధికారి శ్యామలమ్మ



**సి.బెలగల్ జనవరి 17 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్యామలమ్మ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, పెండింగ్ లో ఉన్న సర్వేలను త్వరగా పూర్తిచేయాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసింది.ఎన్సిపిఐ సర్వే, ల్యాండ్ రికార్డ్ సర్వే, రైస్ కార్డ్ సర్వే, మిస్సింగ్ సిటిజన్ సర్వే, స్కూల్ రికార్డ్ సర్వే, ఆరోగ్యశ్రీ సర్వే, మొదలగు సర్వేలను, త్వరగా గ్రామస్థాయి అధికారులచే పూర్తిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, రానెమ్మ, మండల విస్తరణ అధికారి, ఈశ్వరయ్య స్వామి, సూపరిడెంట్ శ్రీనివాసులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా చతురుద్ధ వార్షికోత్సవ వేడుకలు


**నంద్యాల టౌన్ జనవరి 17 సూర్య న్యూస్** పట్టణంలో వెలిసిన ప్రశస్తమైన అతి పురాతనమైన శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం లో శుక్రవారం రోజున పల్లకి



సేవ చతుర్ధ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అభిషేకం,ఒడిబియ్యం, మెట్ల పూజ కార్యక్రమంను పల్లకి సేవ టీం వారు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వెదుర్ల రామచంద్ర రావు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి (సీనియర్ న్యాయవాది),చెన్నమరాజ వసుంధర దేవి, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు (ex innerwheel president), శేగు నాగేశ్వరరావు,నూకల శ్రావణ్ కుమార్ విచ్చేసియున్నారు అమ్మవారి కృపకు పాత్రులైనారు.ఈ కార్యక్రమంలో పల్లకి సేవ టీం సభ్యులు అంబరీష్ రావు టీం సభ్యులు ముఖ్య అతిథులను సమర్పించారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి
# 20 లక్షల బీమా చెల్లింపు


**ధర్మవరం జనవరి 17సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన భారతీయ స్టేట్ బ్యాంకు ధర్మవరం ప్రధాన శాఖలో గొట్లూరు గ్రామానికి చెందిన రామాంజినేయులు కి ప్రమాద



బీమాకి చెందిన 20.00 లక్షల చెక్కు స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శశిధర్ అందజేయడం జరిగింది. రామాంజినేయులు భార్య రత్న ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. రత్న కి సంబంధించిన స్టేట్ బ్యాంక్ ఖాతా కి ప్రమాద బీమా చెల్లించినందు వల్ల మృతురాలి కుటుంబానికి ఈ లబ్ధి చేకూ రిందని, ఈ సదుపాయాన్ని ఖాతదరులందరు వినియోగించుకోవాలని స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సందీప్ తెలిపారు. స్టేట్ బ్యాంక్ సామాజిక సేవా దృక్పథం తో తక్కువ ప్రీమియం తో బీమా అందిస్తోందని చీఫ్ మేనేజర్ Y V R నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమం లో నరసింహా రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో
# పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు జనవరి 17 సూర్య న్యూస్ :** మండలంలోని చిడిపి గ్రామనికి చెందిన దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేదవారి మధ్యలో హేమంత్ పుట్టినరోజు వేడుకలు



చిత్తూరు జిల్లా పి.బి అగ్ర హారం గ్రామానికి చెందిన మనోహర్ కుమారుడు హే మంత్ పుట్టినరోజు సంద ర్భంగా 100 మందికి పేద వారికి అరిసెలు, గులాబీ పువ్వులు తినేవి అందిం చడం జరిగింది కొవ్వూరు గోష్పాద శాతం దగ్గర ఉన్న పేదవారికి, రాజమండ్రి పుష్కర్ ఘాట్ దగ్గర ఉన్న పేదవారికి, బొమ్మూరు ప్రాంతంలో వున్న రూతు వృద్ధుల ఆశ్రమానికి మరియు గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ వృద్ధుల ఆశ్రమానికి ఇవ్వన్నీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీం సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, ప్రభాస్, కిషోర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మీ పుట్టినరోజు,పెళ్లిరోజు ఏ ఇతర సందర్భంగా కాని పేదవారికి ఆశ్రమాలకు మీ పేరు మీద మంచి ప్రోగ్రామ్ చేయడం జరుగుతుంది. కావాల్సిన వారు సంప్రదించండి మా ఫోన్ నెంబర్ 9391089381 సంప్రదించండి.

## యర్రంశెట్టి ఆంజనేయులు హత్య పట్ల వైసీపీ సంతాపం

**జగ్గయ్యపేట జనవరి17 సూర్య న్యూస్ :** పట్టణంలోని సత్యనారాయణపురానికి చెందిన యర్రంశెట్టి ఆంజనేయులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైసీపీ నియోజకవర్గ



ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు.ఆంజనేయులు గురువారం రాత్రి హత్యకు గురయ్యాడు.పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపుడి గాంధీ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాగబాబు, న్యాయవాది సత్య శ్రీనివాస్, బండి రాజు మాజీ ఎంపీటీసీ పిల్లి రామారావు,ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, మెట్టు ఏడుకొండలు, గొట్టిపాల సురేష్, తదితర స్థానిక నాయకులు కూడా అంజనేయులుకు నివాళులర్పించారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు భద్రతపై అవగాహన

**జగ్గయ్యపేట జనవరి17 సూర్య న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా స్థానిక ఆర్ టీ సీ బస్టాండ్ లో శుక్రవారం గ్రామీణ ప్రయాణీకులకు రోడ్డు భద్రత పట్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు అవగాహన కల్పించారు.అటుగా హెల్మెట్ లేకుండా బైక్ పై వెళ్ళుతున్న వాహనదారుని ఆపి హెల్మెట్ ని అందించి,సురక్షిత ప్రయాణం కోసం,ఆనందకరమైన జీవితం కోసం తప్పక పాటించాలని అన్నారు.కారు నడిపే వారు తప్పని సరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని,మద్యం త్రాగి వాహనం నడపకూడదని,చిన్న పిల్లలకు వాహనాలను నడపటానికి ఇవ్వవద్దని,ఆటోలో ఓవర్ లోడ్ ప్రయాణం మంచిది కాదని అన్నారు.సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్క వాహనదారులు వాహనాల పేపర్స్,తప్పని సరిగా నడిపే వాహానానికి ఇన్సురెన్స్ మరియు పొల్యూషన్ ఫోర్స్ లో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యంవిఐ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఆలాం,శరత్ చంద్ర, జగ్గయ్యపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు సిహెచ్ భూపతిరావు,జీవన్,పి ప్రభు,వి సురేష్,ఆర్ అప్పారావు,యు రమేష్,యస్.కె బాబు,యన్ శ్రీనివాసరావు, ప్రయాణీకులు పాల్గొన్నారు.




## రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా
# మారదాం : ఎమ్మెల్యే కాగిత

**పెడన జనవరి 17 సూర్య న్యూస్:** అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని, ప్రతి ఒక్కరు రక్తం దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ,ఒక్కొక్క రక్తపు బొట్టు ప్రాణాపాయం లో ఉన్న వారికి కొత్త జీవాన్ని ఇస్తుందని, ఈ రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తోటములలోనే పార్టీ కార్యాలయంలో శనివారం నాడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎన్టీఆర్ కి గౌరవ నివాళులర్పించేం దుకు కూటమి ప్రభుత్వం లోనే భాగస్వామ్యులైన తెలుగుదేశం ,బిజెపి ,జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. జనవరి 18న శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని పెడన పట్నంలోని తోటములలో ఉన్నపార్టీ కార్యాలయం లో జరుపుకుంటున్న సందర్భంగాప్రతి ఒక్కరు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నంద్యాల విజయ డైరీ వద్ద ఉద్రిక్తత..!

**భారీగా పోలీసులు బందోబస్**

**మూడు డైరెక్టర్ల నామినేషన్ లో వాయిదా**

**నంద్యాల జనవరి 17 సూర్య న్యూస్:** విజయ డైరీ వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. నామినేషన్ల ప్రక్రియ సరిగా జరగడంలేదంటూ భూమా అఖిలప్రియ వర్గం



నిరసన చేపట్టింది. ఈ నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ఉత్కంఠంగా మారింది. నిరసన తెలుపుతున్న భూమా అనుచరులు గేట్లు తెరుచుకుని లోపలికి రావటానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. విజయ పాల డైరీలో ఖాళీ అయిన మూడు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం నామినేషన్లు స్వీకరణ జరుగుతోంది. ఈ క్రమంలో డైరీలో నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరపట్లేదని ఆళ్ళగడ్డ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వర్గం నిరసన చేపట్టింది. పాలకవర్గం భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ని సొసైటి అధ్యక్షుడిగా అనర్హత వేటు వేసింది. దీంతో న్యాయం కోసం ఆయన హైకోర్టు ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ఉత్కంఠంగా మారింది. కాగా డైరీ నామినేషన్ల నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. నిరసన తెలుపుతున్న భూమా అనుచరులును గేట్లు తెరుచుకుని లోపలికి రావటానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. డెయిరీ వద్దకు ఇతరులు వచ్చేందుకు అనుమతి లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు లాండ్ ఆర్డర్ సమస్యతో విజయడెయిరీ నామినేషన్ల ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఆ సంస్థ యాజమాన్యం ప్రకటించింది. నామినేషన్ల తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టంచేసింది. కాగా డెయిరీ సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న భూమా విఖ్యాత్ రెడ్డిని ఇటీవల పాలకవర్గం తొలగించింది. అంతేకాదు సస్పెన్షన్ వేటు కూడా వేసింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. పాలక వర్గం విధించిన అనర్థత వేటును సస్పెండ్ చేయాలని కోరారు. దీంతో నంద్యాలలో ఆ రోజు నుంచి డెయిరీ పాలక వర్గం వర్సెస్ విఖ్యాత్ రెడ్డిగా పరిస్థితి మారిపోయింది.

## హైవేలపై ప్రయాణించే టూ వీలర్స్ వారు తప్పనిసరిగా
# హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణా బ్యూరో జనవరి 17సూర్య న్యూస్ :** జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో జరిగింది.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణకు





తీసుకుంటున్న చర్యలపై కమిటీ సమీక్షించింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. హిట్ అండ్ రన్ కేసులు కలెక్టర్ సమీక్షిస్తూ సకాలంలో కేసు వివరాలు సంబంధిత సైట్ లో నమోదు చేయడం ద్వారా క్షతగాత్రులకు బాధితులకు భీమా అందేలా చూడాలన్నారు, నేరాలు దోపిడీలు వంటివి జరగకుండా హైవేలపై సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు జాతీయ రహదారి 65 గురజాడ క్రాసింగ్ అండర్ పాస్ వద్ద లైటింగ్, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న సిగ్నల్స్ అన్ని పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, పరాస్ పేట, బుట్టాయిపేట, జవారిపేట, నాగపోతరావు సెంటర్ వంటి ప్రాంతాల్లో సిగ్నల్స్ లేని చోట్ల వాటిని ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై పశువుల సంచారం ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలకు ఆస్కారం కలుగుతున్నదని, ఈ సమస్య పరిష్కారానికి పశువుల కొమ్ములకు రేడియం పెయింట్ లేదా స్టిక్కర్ లేదా బెల్ట్ ఏది ఉత్తమమో ఆలోచించి చర్యలు తీసుకోవాలన్నారు. గో సంరక్షణ సంఘాలతో మీటింగ్ పెట్టి పశువులను రోడ్లపై వదలకుండా పశు పోషకులలో అవగాహన కల్పించాలన్నారు.నగరంలో ఆటోల రద్దీ నియంత్రణకు నిర్దేశించిన ఆటోస్టాండ్స్ వినియోగించేలా చూడాలన్నారు. నగరంలో ఫ్లెక్సీలు సమస్య నివారణకు ప్రతిరోజు రాత్రుళ్ళు తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన రహదారుల్లో షాపులు వ్యాపార సంస్థల ప్రాంతాల్లో శానిటేషన్ సమస్య పరిష్కారానికి రాత్రుళ్ళు చెత్త సేకరణ ప్రారంభించాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం, అవగాహన రహిత్యంతో ప్రమాదాలు బారిన పడకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా చూడాలని, ముఖ్యంగా హైవేలపై టూ వీలర్స్ వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా, హెల్మెట్ లేనివారు వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆయా శాఖలు తీసుకున్న చర్యానివేదిక తొలుత రవాణా అధికారులు కలెక్టర్కు సమర్పించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, జిల్లా రవాణా శాఖ అధికారి బి ఎస్ ఎస్ నాయక్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, ట్రాఫిక్ సిఐ శివకుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, జాతీయ రహదారుల సంస్థ ఎన్ హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్ లత, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డు పై వాహనదారుల అవస్థలు

**బుక్కరాయసముద్రం జనవరి 17 సూర్య న్యూస్** అనంతపురం నుండి తాడిపత్రి వైపున వెళ్లే మార్గంలో బుక్కరాయసముద్రం చెరువు కట్ట దగ్గర సూపర్ కె మార్కెట్ సమీపాన వెళ్లే ప్రధాన రహదారి వెంట నిత్యం వందలాది వాహనాలు అధిక లోడుతో ప్రయాణించడంతో పెద్ద



గుంతలు ఏర్పడ్డాయి నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే మార్గం గుంతల మయంగా మారడంతో అనేక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. నిత్యం అధికారులు ఇదే మార్గంలో ప్రయాణం చేస్తున్న రోడ్డు మరమ్మతుల పై ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు ఈ మార్గంలో రోడ్డు గుంతలు ఏర్పడడంతో రాత్రివేళ ప్రయాణం నరకంగా ఉందని ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం గుంతలు అయినా పూడ్చి రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని సిపిఎం పార్టీ మరియు మండల ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలి

**ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్న చర్యలు ఎందుకు తీసుకోరు... PSU రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**

**ధర్మవరం జనవరి 17 సూర్య న్యూస్** ధర్మవరం అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్య క్షులు పాపిరెడ్డి పల్లి పృథ్వీ డిమాండ్ చేశారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలో ఎన్జీ హోమ్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావే శంలో విద్యార్థి నాయకులు మాట్లాడారు. సత్య సాయి జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. అవినీతి బాగోతం గురించి ఇప్పటికే పత్రికల్లో వచ్చిందని, పక్క ఆధారాలు, ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ చూపుతున్న సత్య సాయి జిల్లా కలెక్టర్, మంత్రి సవితమ్మ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సొంత జిల్లాలోనే బీసీ సంక్షేమ అధికారిని లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. విచారణ పేరిట కాలయాపన చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిడి నిర్మల జ్యోతి పై సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్ చేశారు.చర్యలు తీసుకునే వరకు ఆందోళనలో దశలవారీగా కొనసాగిస్తామని మంజుల నరేంద్ర పాపిరెడ్డిపల్లి పృథ్వి, స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నందకిషోర్, మధు, మారుతి, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
# జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ టౌన్ జనవరి 17 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ ఆధ్వర్యంలో నల్గొండ,ఖమ్మం ,వరంగల్ పట్టబద్ధుల ఎమ్మెల్సీ



తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తమ్మడబోయిన అర్జున్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు మిర్యాలగూడలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది. అలాగే నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పరిష్కార దిశగా పోరాటం చేస్తున్న మల్లన్న ఇలాగే పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కోసం, పెద్ద ఎత్తున పోరాటాలు చేయడంలో మేమంతా ముందుంటామని ఆయన అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పేద వర్గాలు పెద్ద ఎత్తున పోరాట దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, అంజి, గంగాధర్, జోగు శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి,గంగాధర్, సుదర్శన్,సాయి,గుంటూరు నాగరాజు,గడ్డం శ్రీనివాస్, అంకిపాక శ్రీను,కందుకూరు వీటి,జెర్రిపోతుల సైదులు, బత్తుల సురేష్, ఏసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కుష్టు వ్యాధి నిర్మూలన
# శిక్షణ కార్యక్రమం

**బుక్కరాయసముద్రం జనవరి 17 సూర్య న్యూస్** మండలంలోని కొరపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డా. డి. ఇందిరా ప్రియదర్శిని ఆద్వర్యం లో ఈ నెల 20-01-





2025 నుండి 2-2-2025 వరకు జరుగు కార్యక్రమం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డా . డి ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రతి గ్రామం నందు ప్రతి రోజూ ప్రతి ఇంటికి ఆశాలు వెళ్ళి ఇంటిలో గల వారినందరికి శరీరం నందు స్పర్శ లేని మచ్చలు రాగిరంగు కల మచ్చలు పాలిపోయిన మచ్చలు మరియు దురద లేని మచ్చలు కొరకు పరీక్షిస్తారని అలాంటి మచ్చలు ఉన్న వారిని గుర్తించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు పంపాలని కుష్టు వ్యాధి రహిత సమాజం గా ప్రతి గామన్ని చేయాలని కోరారు కుష్టు వ్యాధి ని త్వరగా గుర్తించిన ఎడల వారికి చికిత్స ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా కుష్టు వ్యాధి లో రెండు రకాలు ఉంటాయని మొదటి రకం ఎంబి అని వీరికి సంవత్సరం చికిత్స ఇవ్వాలని రెండవ రకం పిబి అని వీరికి ఆరు మాసాల చికిత్స ఇవ్వాలని అలాగే ఈ కార్యక్రమం 14 రోజులు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ . మోహన్ బాబు, సామాజిక ఆరోగ్య అధికారి ఎం.పర్వీన్ , సూపర్వైజర్ , ఏం ఎల్ హెచ్ పి ఎస్ , ఏఎన్ఎం , మరియు ఆశాలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ ప్రోగ్రాంకు
# ధరఖాస్తుల ఆహ్వానం

### యువతలో నైపుణ్యాభివృద్ధికి.. పీఎం ఇంటర్న్షిప్ పథకం
### డిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డి.కే . బాలాజీ, ఐఏఎస్

**కృష్ణా బ్యూరో జనవరి 17సూర్య న్యూస్ :** ప్రధాన మంత్రి ఇంటర్న్షిప్ ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్షిప్



అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్షిప్ స్కీమ్ ప్రారంభమైందని డిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ, ఐఏఎస్ తెలియజేశారు.దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి. విద్యార్హతల విషయానికొస్తే.. ఇంటర్న్షిప్ స్కీమ్కు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. ITI నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా బిఎ , బీఎస్సీ , బీకాం ,బి సిఎ, బిబిఎ, బిఫారమ వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్ లో నమోదు చేసుకోవాలి అని కోరారు. https://pminternship.mca.gov.in/ వెబ్సైట్ ద్వారా ఈ ఇంటర్న్షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు అని, ఇంటర్న్షిప్ జనవరి 10వ తేదీన ప్రారంభమైందని, జనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు. 21-24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు అని, కావున కృష్ణా జిల్లా యువత ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకోవాలని డిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ శ్రీ డీకే బాలాజీ, ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 99895 19495, 89190 23266 నంబర్లను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

### ఈనెల 18న జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాల నిర్వహణ : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల జనవరి 17 సూర్య న్యూస్** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామా పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రధానంగా



పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 18వ తేదీన పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను భాగస్వాములను చేస్తూ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి భారీ ర్యాలీని ప్రారంభించడంతో పాటు ఆర్టీసీ బస్టాండ్ లో స్వచ్ఛత కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి చెత్తాచెదారం తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి శాఖకు ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. పరిశుభ్రత నెలకొల్పే అంశాలను పరిగణలోకి తీసుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు బహుమతులు ప్రధానం చేస్తామని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా సంబంధిత ఉత్తమ అంశాలను డాక్యుమెంటేషన్ చేయడంతో పాటు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ నివేదికలు పంపుతామన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలు లోని వ్యర్ధ పదార్థాలను తొలగించడంతోపాటు మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్ కార్యక్రమ అమలుపై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, గ్రామస్థాయి సిబ్బంది అందరూ ప్రత్యేక దృష్టి సారించి విజయవంతం చేయాలని సూచించారు.

## కబ్జాకు గురైన ఆలూరు చెరువును
# సందర్శించిన ఎమ్మెల్యే విరుపాక్షి

### కబ్ జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి

**ఆలూరు రూరల్ జనవరి 17 సూర్య న్యూస్ :** ఆలూరు మండల కేంద్రంలోని కబ్జాకు గురైన చెరువును శుక్రవారం ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి సందర్శించారు. ఈ



నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కబ్జా కు గురైన ఆలూరు చెరువును కాపాడుకునే బాధ్యత మన అందరిదని అన్నారు. అలాగే ఈ విషయంపై గత 15 రోజుల క్రితమే మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు సైతం కబ్జా విషయాన్ని తెలిపామని అయితే అధికారులు శ్రద్ధ వహించలేదని అన్నారు. అలాగే జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులకు సైతం దీనిపై స్పందించాలని తమవంతుగా కోరామని, స్థానిక డి.ఎస్.పి, సీఐలకు సైతం దీనిపై విన్నవించామన్నారు. అయితే విషయం ఆ మూల ఈ మూల ప్రభలేదాకా ఎవరు కూడా పట్టించుకోలేదని ఆ తర్వాత మీడియా ముఖంగా పలు పత్రికలలో రాగానే ఇరిగేషన్ శాఖ అధికారులు వచ్చి పాతిన రాళ్లను తీసివేశారన్నారు. అయితే ప్రస్తుతం కబ్జా చేసిన వారిపై పలువురు రాజకీయ పార్టీల వారు గతంలో వైకాపాలో ఉన్న వారే కబ్జా చేశారని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎందుకంటే గతంలో వైకాపాలో ఉన్న వారే ప్రస్తుతం పార్టీ ఫిరాయింపులో భాగంగా టిడిపిలో ఉన్నారని అలాంటి కబ్జాలకు పాల్పడిన వారిని ఏ విధంగా పార్టీలో ఆహ్వానిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటిదాకా కబ్జా చేసిన వారిపై ఏ పార్టీ అయినా సరే పార్టీలకతీతంగా వారిని చేతపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కన్వీనర్ కురువ మల్లికార్జున, వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి, జిల్లా కార్యదర్శి చిన్న ఈరన్న, వైకాపా నాయకులు భాస్కర్ నాయుడు, అరికెర వీరేష్, పెట్రోల్ బంక్ కిషోర్, వైకాపా సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భలే పండుగలు భలే బహుమతులు కార్యక్రమం

### లక్కీ డ్రిప్ తీసిన శుభమస్తు షాపింగ్ మాల్

**నెల్లూరు జనవరి 17 సూర్య న్యూస్** భలే పండుగలు భలే బహుమతులు కార్యక్రమంలో భాగంగా రెండో కారు డ్రా కార్యక్రమాన్ని శుక్రవారం నెల్లూరు జిల్లాలోని శుభమస్తు షాపింగ్ మాల్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విచ్చేసి వారి చేతులు మీదగా డ్రా నిర్వహణ కార్యక్రమం చేపట్టారు ఈ లక్కీ డ్రిప్ లో విజేతలుగా నిలిచిన వారు రాజమండ్రి కి చెందిన అశ్విని 16/1 కారు 71253 అనే కూపర్ నెంబర్ విజేతగా నిలిచారు అదేరోజు నెల్లూరులోని శుభమస్తు షాపింగ్ మాల్ నందు మూడు ఎలక్ట్రికల్ బైకులకు మరియు మొదటి కారో బహుమతిని పొందిన





వారి వివరాలు కూడా ఈ విధంగా చెప్పారు. బుచ్చిరెడ్డిపాలెం చెందిన వేణు కారును చేజిక్కించుకోగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అలాగే పలువురు ఎలక్ట్రికల్ బైక్ లను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో శుభమస్తు షాపింగ్ మాల్ డైరెక్టర్ భయ్యా శ్రీనివాసులు బయ్య రవికుమార్ ఎంతగానో ఆదరిస్తున్న కస్టమర్లు దేవుళ్లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి ఏడాది నిర్వహించే సంక్రాంతి డ్రాలో ఈ ఏడాది డ్రాలో గెలుపొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభమస్తు షాపింగ్ మాల్ లో నాణ్యమైన వస్త్రాలతో పాటు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే శుభమస్తు షాపింగ్ మాల్ లో ప్రతి పండగకు ఏదో ఒక ఆఫర్ల ద్వారా కస్టమర్లను ఆకర్షిస్తున్నామని అలాగే వస్త్రాలతో పాటు నాణ్యతను కూడా ఎక్కడ లోపించకూడదనే ఉద్దేశంతో శుభమస్తు షాపింగ్ మాల్ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు శుభమస్తు షాపింగ్ వర్కర్లు తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

### ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధ వహించాలి-ఈఓ శ్రీనివాసరావు

**శ్రీశైలం(దేవస్థానం), జనవరి 17 సూర్య న్యూస్** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని సమీక్ష సమావేశంలో ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు శుక్రవారం సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు శుక్రవారం కార్యనిర్వహణ అధికారి దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పర్యవేక్షకులు మరియు వైదిక కమిటీతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సంక్రాంతి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో వైదిక కమిటీ, అర్చక స్వాములు, వేదపండితులు, శాఖాధిపతులు,విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది అందరూ కూడా ఎంతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని అన్నారు. ఉద్యోగులందరి సహాయ సహకారాల వలనే బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని అన్నారు. అలాగే జిల్లా యంత్రాగం సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధ వహించా లన్నారు. ముఖ్యంగా ఎలాంటి అసౌకర్యలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల వారిని ఆదేశించారు. విభాగాల వారు ఎప్పటికీ రూపొందించబడిన ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) అనుసరించి ఆయా ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ ముందస్తుగానే భక్తుల క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా చేయాలని, అదేవిధంగా పనులలో పూర్తి నాణ్యత ఉండాలన్నారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. వైదిక సిబ్బంది మరియు ఆలయ విభాగాధికారులు పరస్పర సమన్వయంతో ఉత్సవాలలో జరిగే కైంకర్యాలన్ని ఎలాంటి లోటు లేకుండా సంప్రదాయబద్ధంగా జరిపించాలన్నారు. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఆలయ విభాగానికి సూచించారు.



ఉత్సవాల ముందు ఆయా కైంకర్యాలలో సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు.మహాశివరాత్రి రోజైన ఫిబ్రవరి 26న జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కళ్యాణము మరుసటి రోజు జరిగే రథోత్సవం, తెప్పోత్సవము తదితర కార్యక్రమాలకు సంబంధించి తగు ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలన్నారు. అలాగే పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగులూటి, పెద్ద చెరువు, భీముని కొలను, కైలాస ద్వారము, సాక్షి గణపతి మొదలైన చోట్ల చేయవలసిన ఏర్పాట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అదేవిధంగా శివదీక్ష భక్తులకు ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాటు, జ్యోతిర్ముడి సమర్పణకు చేయాల్సిన ఏర్పాట్లు కూడా ప్రణాళిక బద్ధంగా ఉండాలన్నారు. క్యూకాంప్లెక్స్ నందు మరియు క్యూలైన్ల యందు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా దర్శనానికి వేచి ఉండే భక్తులకు నిరంతరము మంచినీరు, అల్పాహారము మొదలైన వాటిని అందజేస్తుండాలని అన్న ప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై ఎటువంటి లోపా లోపాలు ఉండకూడదని అన్నారు. ఇందుకోసమే స్వచ్ఛంద సేవకుల సేవలను వినియోగించుకోవాలన్నారు. క్యూలైన్ లన్నీ దృఢంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ప్రజా సౌకర్యాలకు (మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులను ఈ నెలాఖరులో పూర్తి చేయాలన్నారు. తనిఖీ జాబితాను (చెక్ లిస్ట్ )రూపొందించుకొని అన్ని గదులు కాటేజీలలో ఆయా ఏర్పాట్లను సరిచూసుకోవాలని వసతి వి భాగాన్ని ఆదేశించారు. అవకాశం మేరకు క్షేత్ర పరిధిలో అదనపు కులాలను ఏర్పాటు చేయాలని,భక్తుల రద్దీ కనుగుణంగా పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ క నపరచాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించే విధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే పార్కింగ్ ఏర్పాట్లు సామానులు భద్రపరచు గది,ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై గురించి కూడా పలు సూచనలు చేశారు. పార్కింగ్ ప్రదేశాలు వివరాలు స్పష్టంగా తెలిసే విధంగా సూచిక బోర్డులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ట్రాఫిక్ నిలిచిపోవడం లాంటి అంతరాయాలు లేకుండా ఉండేందుకు తగు ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రత విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమే ముందస్తుగానే స్థానిక పోలీస్ శాఖ వారితో తగు సమన్వయ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండాలని ముఖ్యంగా పాతాళగంగాలో సేఫ్టీ మిషన్ (రక్షణ కంచె ) పాతాళ గంగలో మహిళలు దుస్తువులు మార్చుకునేందుకు అవసరమైన గదులు ఏర్పాటు పాతరగంగా మెట్ల మార్గంలో అవసరమైన మరమ్మత్తులు మొదలైన వాటి పట్ల శ్రద్ధ వహించాలన్నారు. భక్తులందరికీ తగినట్లుగా అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు ఉండాలని,క్షేత్ర పరిధిలో అన్నదానం చేసి స్వచ్ఛంద సేవా సంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.రమణమ్మ, స్వామి వార్ల ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు ఎం.ఉమానాగేశ్వర శాస్త్రి,అధ్యాపక యం. పూర్ణానంద ఆరాధ్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వాహణ అధికారులు, పర్యవేక్షకులు, సహాయ ఇంజనీర్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నలభై వేల మార్కుకు దగ్గరగా నియోజకవర్గంలో సభ్యత్వాలు

**నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసిన నేతలు**

**కృష్ణా బ్యూరో జనవరి 17 సూర్య న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నలభై వేల మార్కుకు చెరువైనట్లు అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం నేతలు బొబ్బా గోవర్ధన్, బండే శ్రీనివాసరావులు తెలిపారు.. టీడీపీ సభ్యత్వ నమోదు. కార్యక్రమం చివరి అంకానికి చేరుకున్న తరుణంలో ప్రతీ ఒక్క తెలుగుదేశం పార్టీ అభిమానికి సభ్యత్వం అందించేలా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసారు. గతంలో స్వచ్చందంగా పార్టీ సభ్యత్వం పొందిన ప్రతీ ఒక్కరినీ గుర్తించి వారి సభ్యత్వాలు రెన్యువల్ చేస్తున్నట్లు తెలిపారు.. ఇప్పటికే నలభై వేల సభ్యత్వాల మార్కుకు చేరువైన అవనిగడ్డ నియోజకవర్గంలో ఆ మార్కును దాటి సభ్యత్వాలు నమోదు చేసేందుకు మండల గ్రామ స్థాయి నేతలంతా సహకరించాలని, ఎవరికి సభ్యత్వం కావాలన్నా నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా బొబ్బా గోవర్ధన్ సూచించారు.. కోడూరు మండలంలో మిగిలిన సభ్యత్వాలను శుక్రవారం పూర్తి చేయగా ఈ కార్యక్రమంలో గోగినేని సోమశేఖర రావు, మేడికొండ విజయ్, గంజాల సుందరరావు, బచ్చు రఘునాథ్, రేపల్లె ప్రతాప్, కాగిత ఆంజనేయులు, హరికుమార్, కురాకుల శివయ్య, శివ ప్రసాద్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సర్వమత ప్రార్థనలో పాల్గొన్న న్యాయమూర్తులు

**హిందూపురం టౌన్ జనవరి 17 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, ప్రత్యేక మెజిస్ట్రేట్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయస్థానాల భవన సముదాయాలు మార్పు జరిగాయి. ప్రస్తుతం ఉన్న ఆయా న్యాయస్థానాల భవన సముదాయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు పశుసంవర్ధక వైద్యశాల భవన సముదాయంలోని 2,3వ అంతస్తుల్లోకి మార్పు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ నేతృత్వంలో ఆయా కోర్టు సముదాయాల్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. సాంప్రదాయ రీతిలో పూజారి కార్యక్రమాలు నిర్వహించగా ముస్లిం మత పెద్ద దువా చదివారు. అలాగే క్రైస్తవ మత పెద్దలు ఆయా న్యాయస్థాన సముదాయాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివి జడ్జి రాజ్యలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి లలిత లక్ష్మి సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు.అనంతరం ఆదరణ జిల్లా జడ్జి కంపల్లె శైలజ మాట్లాడుతూ, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాలు రెండవ అంతస్తులో, ప్రత్యేక న్యాయమూర్తి, రెండవ తరగతి న్యాయస్థానాలు మూడవ అంతస్తులు కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా కోర్టుల్లో కేసులు ఉన్న కక్షిదారులు ఈనెల 20వ తేదీ నుండి నూతన సముదాయాల్లో హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ లో న్యాయమూర్తులు కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీపీలు ఇందాద్, నగేష్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ సిద్దు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సుదర్శన్, నాగరాజు రెడ్డి, నాగేంద్ర, సత్యనారాయణ, మురళి, ఉదయ్ సింహారెడ్డి, పీవీ శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లా, రకీబ్, రవిచంద్రలతో పాటు ఆయాకోర్టుల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఎస్ నేత మరణం చాలా బాధాకరం

**రామాంజనేయులు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ఎస్ అండగా ఉంటుంది**

**ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం రమేష్ మాదిగ**

**చిప్పగిరి జనవరి 17 సూర్య న్యూస్ :** ఎమ్మార్పీఎస్ఎస్ అధికార ప్రతినిధి కాజీపురం రామాంజనేయులు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మార్పీఎస్-ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం చిప్పగిరి మండలం లోని కాజీపురం గ్రామంలో రామాంజనేయులు అంత్యక్రియలకు ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం రమేష్ మాదిగ పాల్గొని భౌతిక గాయానికి పూలమాలవేసి సంతాప వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ఎస్ లో కాజీపురం రామాంజనేయులు మాదిగ జిల్లా అధికార ప్రతినిధిగా మాదిగల కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అతన్ని విచక్షణారహితంగా దాడి చేసి, గాయపరిచి మృతికి కారకులైన వారిన్ని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ఎస్ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రామాంజనేయులు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోని సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ ఆలూరు తాలూకా అధ్యక్షులు కురవెల్లి ఉదయ్ కుమార్, పత్తికొండ మండల అధ్యక్షుడు రంగన్న, తుగ్గలిమండల కార్యదర్శి రామాంజనేయులు, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలను... నమోదు చేయటం చరిత్ర సృష్టించడమే

**- ఐటీడీపీ యువ నాయకులు హనుమంతు,రంగన్న, నాగేంద్ర**

**హొళగుంద జనవరి 17 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఒక కోటి సభ్యత్వాలను నమోదు చేసుకుని చరిత్ర సృష్టించిందని ఐటీడీపీ యువ నాయకుడు హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కోటికి పైగా ప్రజలు పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకున్నారని ఇందుకు ప్రతి కార్యకర్త కూడా ఎంతో శ్రమ పడ్డారని శ్రమ పడ్డ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ మీద ఉన్న విశ్వసనీయత విధేయతను ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమం ద్వారా తెలుస్తోందని అన్నారు. అందులోనూ ఇలాంటి చరిత్ర ఆత్మక ఘటంలో ఐ టీడీపీ సభ్యులకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు ముదటమాగి నాగేంద్ర, కోగిలతోట రంగన్న, ఐ టి డి పి నాయకులు, తెదేపా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణా బ్యూరో జనవరి 17సూర్య న్యూస్ :** జిల్లాలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం మండల అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహణ పై ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించారు. రేపు మొదటి సానిటేషన్ డే నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, వాతావరణ కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం, పిల్లలు భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిశుభ్రత పై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో గ్రామస్థాయిలో




ప్రభుత్వ సంస్థల్లో జంగిల్ క్లియరెన్స్, మండల, నియోజకవర్గ స్థాయిలో మానవహారాలు చేపట్టాలని, ఈ కార్యక్రమాలకు శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, మొక్కలు నాటించాలని సూచించారు.ప్రతి గ్రామంలో పాఠశాలలు అంగన్వాడీలు వంటి ప్రభుత్వ కార్యాలయాలు సంస్థలలో ఎక్కువగా జంగిల్ క్లియరెన్స్ చేయదగ్గ వాటిని గుర్తించి, ఉపాధి హామీ కింద జంగిల్ క్లియరెన్స్ చేయాలని, లోకల్ నర్సరీల నుంచి మొక్కలు తీసుకుని మొక్కలు నాటడం జరగాలని అన్నారు. ఉదయం జంగల్ క్లియరెన్స్ కార్యక్రమం, మధ్యాహ్నం నుండి మొక్కలు నాటడం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జంగిల్ క్లియరెన్స్ చేయకముందు, చేసిన తరువాత ఫోటోలు తీసుకుని సాయంత్రానికి సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా కేంద్రం మచిలీపట్నం నగరంలో కొన్ని సెంటర్లో మానవహారం నిర్వహించాలని, మొక్కలు నాటించాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈవో కె. కన్నమనాయుడు, డ్వామా పిడి శివప్రసాద్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## చిలమత్తూరు అవినీతి సబ్ రిజిస్టర్ సీనియర్ సహాయకుడిపై సస్పెన్షన్ వేటు..!

**అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్లు - అందిన కాడికి అవినీతి**

**చిలమత్తూరు జనవరి 17 సూర్య న్యూస్ :** చిలమత్తూరు సబ్ రిజిస్టర్ పై ఇంతకుముందు పనిచేసిన ప్రాంతాలలో ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఎన్నోసార్లు ఉన్నతాధికారులు మొటక్కాయలు వేసిన సస్పెన్షన్ వేటు వేసిన ఆయన పనితీరు లో కానీ అక్రమ సంపాదన అవినీతి చేయడంలో కానీ ఎటువంటి మార్పు రాలేదు, సవ్యంగా మాట్లాడడం కను సైగల్లో అక్రమ సంపాదన యంతో మాట్లాడుకోవడం చేసుకోవడం తనకు ఏమీ తెలియదు అన్నట్టుగా ఉండడం ఆయన నైజం. ఏదేమైనా అవినీతి ఎక్కువైతే ఎప్పుడో అప్పుడు ఏదో ఒక సమయం లో ఇలా వేటుపడడం తప్పదని అవినీతి అధికారులు తెలుసుకోవాలని చెప్పకనే చెబుతుంది ఈ సన్నివేశం,- అక్రమ ఆస్తులు రిజిస్ట్రేషన్ కు సంబంధించి భారీగా అక్రమాలకు పాల్పడిన చిలమత్తూరు మండలం లో ఉన్న సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటనారాయణ పై రాష్ట్ర ప్రభుత్వం యాట్టకేలకు సస్పెన్షన్ వేటు రెండోసారి వేసింది, ఆయనతోపాటు సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న ఎం. కుల్లాయప్ప స్వామిని కూడా సస్పెండ్ చేస్తూ డిఐజి విజయ కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు, స్వప్రజిస్టర్ వెంకటనారాయణ సస్పెండ్ కావడం ఇది రెండవసారి ఇంతకుముందు బుక్కపట్నం సబ్ రిజిస్టర్ గా ఉన్నప్పుడు ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయడంలో ఒకసారి సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత చిలమత్తూరులో సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత సీనియర్ సహాయకుడు కుళ్లాయప్ప స్వామి తో కలిసి ఒకటా రెండా అనేకమైన అక్రమాలకు పాల్పడినట్లు నిగ్గు తేల్చారు ఉన్నతాధికారులు, గోరంట్ల, చిలమత్తూరు మండలంలో ఫ్రీ హోల్డ్ భూములు, ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ లో భారీగా అవకతవకులకు పాల్పడినట్లు తెలిసింది,భూ రిజిస్ట్రేషన్ లు కు ఎలాంటి లింకు దస్తావేజు లేకుండా ఎన్నో కోట్ల విలువ చేసే భూములను కేవలం కుటుంబ సభ్యుల పత్రం ఆధారంగా నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిన విషయం వెలుగులోకి వచ్చింది, భూముల అక్రమ రిజిస్ట్రేషన్ లపై ప్రజలు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కు ఆధారాలతో సహా సమర్పించి నట్లు సమాచారం , వీరి పై ప్రాథమిక విచారణ చేసిన తర్వాత వీరిని సస్పెండ్ చేశారు, చిలమత్తూరు సబ్ రిజిస్టర్ గా వెంకటనారాయణ మూడు పర్యాయాలు పనిచేశారు, అయినా ఇదే స్థానానికి ఏరుకోరి ఉన్నత అధికారులు లను మభ్య పెట్టి బదిలీ చేయించుకోవడాన్ని ఉన్నత అధికారులు కూడా గుర్తించలేకపోవడం చర్చ నీ అంశంగా మారింది, దీనిపై సత్యసాయి జిల్లా రిజిస్టర్ కృష్ణకుమారి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కు సంబంధించి నిబంధనలకు పాటించకపోవడంతో వీరిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారని ఒక ప్రకటనలో తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

**ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంఘం**

**ప్రొద్దుటూరు జనవరి 17 సూర్య న్యూస్ :** డివిజన్ ప్రొద్దుటూరు,జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాలుకు చెందిన మాజీ సైనికులు, వీరనారీమణులు వారి కుటుంబ సభ్యులు 8వ పే కమీషన్ ఏర్పాటు నిర్ణయాన్ని హర్షించడంతో పాటు, దీనికి కేంద్ర ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పే కమీషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైనికులు, మాజీ సైనికులు మరియు వీరనారీమణులకు మరింత మెరుగైన జీతభత్యాలు అందనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంఘం అధ్యక్షులు నేట్ల బాల వీరా రెడ్డి మాట్లాడుతూ, ఈ నిర్ణయం దేశ రక్షణకు తమ జీవితాలను అంకితం చేసిన సైనికుల సంక్షేమానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, సైనికుల శ్రేయస్సు కోసం మరింత కార్యచరణలు చేపట్టాలని కోరారు.

## శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర సందర్భంగా అంతర్రాష్ట్రీయ కబడ్డీ పోటీలు

**హొళగుంద జనవరి 17 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో అంతర్రాష్ట్రియా ఓపెన్ కబడ్డీ పోటీలో ఫిబ్రవరి నెల ఏడవ తేదీ మరియు 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు దిద్ది తిక్క స్వామి, జనసేన అశోక్, హెచ్.జే.పవన్ ,ఐకల్ మల్లికార్జున, కే.దేవరాజు తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ శ్రీ సిద్దేశ్వర రథోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగా అంతరాష్ట్రీయ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని దీనికి ఎంట్రీ ఫీజుగా 1000 రూపాయలు చెల్లించి తమ జట్టు పేరును క్రీడాకారులు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పోటీలలో గెలిచిన వారికి మొదటి బహుమతిగా 30 వేల రూపాయలను స్పాన్సర్స్ పి.వీరన గౌడ,తిక్క స్వామి, హెచ్.జె.పవన్ లు అందిస్తారని, రెండవ బహుమతిగా 20వేల రూపాయల నగదును స్పాన్సర్స్ బాగోడి రాముడు పెద్దహట కురువ మల్లయ్య అందించగా, మూడవ బహుమతిని పదివేల రూపాయలు స్పాన్సర్స్ వలగుంద స్పోర్ట్స్ కమిటీ వారు గెలుపొందిన క్రీడాకారులకు అందిస్తారన్నారు. పోటీలలో తమ జట్టు పేర్లను నమోదు చేయువారు నిర్వాహకులను సంప్రదించాలని వారు సూచించారు.




## ఉదయగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన కాకర్ల

**ఉదయగిరి జనవరి 17 సూర్య న్యూస్** మండల కేంద్రం లోని డిగ్రీ కాలేజ్ నూతన భవన నిర్మాణం కొరకు కాలేజీ ప్రాంగణమును శుక్రవారం శాసనసభ్యులు కాకర్ల సురేష్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఉదయగిరి డిగ్రీ కాలేజ్ ను అభివృద్ధి పరిచే ఆలోచనలో భాగంగా భవన నిర్మాణం, మరమ్మత్తుల కొరకు ఐదు కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, నూతన భవన నిర్మాణం కొరకు కాలేజీ ప్రాంగణమును పరిశీలించామని, సంబంధిత అధికారులకు పక్కా ప్రణాళిక నమూనా ను తయారుచేయమని సూచనలు ఇవ్వగా, తద్వారా భవన నిర్మాణ నమూనా లో మరలా మరలా మార్పులు చేయకుండా భవన నిర్మాణమును చేప్పట్టవలెనని కాంట్రాక్టర్ ను, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ హెల్త్, క్వాలిటీ కన్సల్టెంట్ నియామకాల్లో అవకతవకలు..?

**గతంలో విలేఖరి కూతురికి...నేడు విలేఖరి కొడుక్కి ఉద్యోగాలు..?**

**సింగిల్ డిజిట్ దరఖాస్తులు రావడంతో వెల్లువెత్తుతున్న ఆరోపణలు...ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు ఏవి..?**

**పార్వతీపురం జనవరి 17 సూర్య న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జరిగిన నియామకాలపై అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు సమాచార హక్కు చట్టం ద్వారా ఉద్యోగ నియామకాల్లో సమాచారం ఇవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు సమాచారం కోరారు. దీనిలో భాగంగా శుక్రవారం పార్వతీపురంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆర్టిఐ అధికారిని పి.శిరీష కు సమాచార హక్కు చట్టం సమాచారానికి చెందిన దరఖాస్తును అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ నియామకాలు అడ్డగోలుగా జరిగాయని పత్రికల్లో న్యూస్ రావడంతో పాటు పలు ఆరోపణల వచ్చాయన్నారు . అవి ఎంతవరకు నిజమో తేల్చేందుకే సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరానన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో క్వాలిటీ కన్సల్టెంట్, పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ ఉద్యోగాలతో పాటు టిబి కోఆర్డినేటర్, మెడికల్ ఆఫీసర్, సీనియర్ డిఆర్, హెచ్ఐవి సూపర్వైజర్, అకౌంటెంట్ ఉద్యోగాలు నియామకంలో అవకతవకలు జరిగినట్లు పత్రికలతో పాటు పట్టణం కోడై కూస్తోందన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలో గాని, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గాని ఏ ఉద్యోగాలు నియామకం చేపట్టినా తప్పనిసరిగా ఓ పత్రిక విలేకరి కి ఒక ఉద్యోగం ఇవ్వటం అధికారులు ఆనవాయితీగా చేస్తున్నారన్నారు.



గతంలో గిరిజనులకు చెందిన ఓ ఉద్యోగాన్ని ఆ విలేఖరి కూతురికి ఇచ్చారన్నారు. దీనిపై గిరిజన సంఘాలు, గిరిజన నిరుద్యోగులు ఐటిడిఏ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టారన్నారు.ఈ నియామకాల్లో కూడా ఆ విలేకరి కొడుకుకి కూడా ఒక ఉద్యోగం అధికారులు కట్టబెట్టినట్లు తెలిసిందన్నారు. ఒక విలేఖరికి ఉద్యోగ నియామకాల్లో ఉద్యోగాలు అప్పగిస్తున్నారంటే, వాటి నియామకం అవకతవకలు జరిగినట్లే అని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో ఆ విలేఖరికి ఎందుకు ఉద్యోగాలు అప్పగిస్తున్నారో అధికారులు చెప్పాలన్నారు. గతంలో జిల్లా ఆస్పత్రిలో కూడా ఆ విలేఖరి సిపార్సుపై పలు ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిసిందన్నారు. విలేఖరని భయంతోనే ఉద్యోగాలు ఇస్తున్నారా లేక ముడుపులు తీసుకొని ఇస్తున్నారా...? అనేది అధికారులు స్పష్టం చేయాలన్నారు. ఏ చిన్నపాటి ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చినా వందలాది దరఖాస్తులు వచ్చే ఇప్పటి పోటీ ప్రపంచంలో పార్వతీపురం వైద్యారోగ్య శాఖ కార్యాలయం చేపట్టిన ఉద్యోగాలకు తక్కువ సంఖ్యలో సింగిల్ డిజిట్ లో దరఖాస్తులు రావడం వెనుక మతలబు జరిగి ఉంటుందన్నారు . ఇంతకీ ఆ విలేఖరి కూతురు, కొడుక్కి ఇచ్చిన ఉద్యోగాల నియామకం అర్హతను బట్టి ఇచ్చారా...? లేదా అనే దానిపై సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి స్పష్టత వస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలన్నీ రిజర్వేషన్లు పాటించకుండా, నిబంధనలను తుంగలో తొక్కి ఉద్యోగ నియామకాలు చేపట్టడం సరికాదన్నారు. తక్షణమే ఆ నియామకాల అన్నింటిని రద్దుచేసి, కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.ఆయ నియామకాలపై దర్యాప్తు నిర్వహించాలన్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. ఆయ నియామకాలపై తక్షణమే దర్యాప్తు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పరిపాలన గాడి తప్పిందన్నారు.తక్షణమే ఆయా నియామకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం వచ్చాక పక్కా సమాచారంతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు.

# ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడు

### ప్రియుడి ఇంటి ముందు యువతి ఆందోళన

**గుంతకల్లు జనవరి 17 సూర్య న్యూస్ :** ప్రేమించి మోసం చేసి అన్ని విధాలుగా వాడుకొని ఇప్పుడు వదిలేసాడంటూ ఓ యువతి ప్రియుడి ఇంటి ఎదుట ఆందోళనకు



చేపట్టింది. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామానికి చెందిన యువతి గౌరవ అనిత అదే గ్రామంలో వాలంటర్ గా పని చేస్తున్న సమయంలో కొనకొండ్ల గ్రామానికి చెందిన చాకలి సంజీవ అనే యువకుడు అమెను నమ్మించి మాయమాటలు చెప్పి వీరిద్దరూ గత ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. వీరి పెళ్లి ఒక గదిలో చేసుకున్నారని ఆ తర్వాత నాలుగు సంవత్సరాలు ఆమె దగ్గర ఉండి తర్వాత ఆమెను వాడుకుని వదిలేసాడని యువతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసే జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత అతని కుటుంబం వేరే యువతితో పెళ్లికి సిద్ధం చేయగా శుక్రవారం గౌరవ అనిత ప్రియుడి కుటుంబ సభ్యుల ఇంటి దగ్గరికి వెళ్లి వేరే పెళ్లి చేసుకోకూడదని ప్రియుడి ఇంటి ముందు యువతి ఆందోళన చేసింది. యువకుడి కుటుంబం తిరగబడడంతో ఆమె వజ్రకరూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసింది. సదరు యువతి గౌరవ అణిత తనకు న్యాయం చేయాలంటూ ఆమెతో పాటు కొంతమంది మహిళలు మద్దతు తెలిపారు. తనను ప్రేమించిన అబ్బాయి తోనే పెద్దల సమక్షంలో పెళ్లి చేసి న్యాయం చేయాలని బాధితురాలు అనిత పోలీసులను కోరింది.

### టీడీపీ నాయకుడు కాజీ పురం రామాంజనేయులు

# మృతి బాధకారం

### మండలంలో ప్యాక్షన్ పై పోలీసులు దృష్టి సారించాలి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్

**చిప్పగిరి జనవరి 17 సూర్య న్యూస్** మండలంలోని ఖాజీపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కాజీపురం రామాంజినేయులు మృతి పార్టీకి తీరని లోటు అని



టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కాజీపురం గ్రామానికి వెళ్లి మృతి చెందిన రామాంజనేయులు భౌతిక గాయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. చిప్పగిరి మండలంలో ఇలాంటి గొడవల వల్ల హత్యలు జరగకుండా పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రామాంజనేయులు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు,వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### హెలిమేట్ లేకుండా వాహనాలు నడిపితే

# కఠిన చర్యలు తప్పవు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 17 సూర్య న్యూస్,** కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు వారి ఆదేశాల తో డి ఎస్ పి ఏ బి జి తిలక్ వారి సూచనలు మేరకు సి.ఐ వై. వి. లచ్చు



నాయుడు ఆధ్వర్యంలో ఎస్.ఐ అభిమన్యు వారి సిబ్బందితో నందిగామ పోలీస్ స్టేషన్ దగ్గరలో హెలిమెంట్ లేకుండా వాహనం నడిపుతూన్న వారి కీ ఫైన్ లు మరియు పెండింగ్ చలనా రికవరీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెలిమెంట్ లేకుండా వాహనాలు నడిపుతూన్న వారి కీ ఫైన్ లు మరియు పలు వాహనాలను తనిఖీ చేసి పెండింగ్ చలానాలను రికవరీ చేయడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో ఎస్ ఐ అభిమన్యు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వారి ఆదేశాల మేరకు మీ వాహనాలపై ఏమైనా చలానాలు పెండింగ్ ఫైన్ లు ఉన్న యెడల 90రోజులో ఫైన్ కట్టవలసిన వెబ్సైట్ ఇ చలాన్ పరివాహన్ gov. ఇన్ ద్వారానో ఫోన్ పే ద్వారానో తక్షణమే చెల్లించాలని అట్లు చెల్లించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని వారు అన్నారు.

# గ్రామాల అభివృద్ధి గ్రామ కమిటీలతోనే సాధ్యం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జనవరి17 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని



మిర్యాలగూడ నియోజవర్గ గ్రామాలలో పర్యటించి గ్రామాల్లో ప్రజలను నాయకులను కలిసి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామాలలోని సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అభివృద్ధి పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు జనవరి 26 నుంచి అమలు చేస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు పథకాలను ప్రతి ఒక్కరికి అందించే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా పాలన ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలకు అసలైన లబ్ధిదారులకు అందించాలని లక్ష్యంతోనే గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను మరల జరగకుండా ఉండాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్న కార్యక్రమమే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి,తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, యువ నాయకులు జిపిఆర్, బట్టు మాధవరెడ్డి, రామచంద్రారెడ్డి,చింతకాయల సతీష్,మండల యూత్ అధ్యక్షులు చింతకాయల సురేష్, భూపతి ఊషయ్య, ఆగం మోత్కూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అందేం యాదయ్య, చిరుమర్తి గ్రామశాఖ అధ్యక్షులు పల్లోజు ప్రసాద్,సైదిరెడ్డి,మోహన్ రెడ్డి, చిట్యాల ఎల్లయ్య, బొడ్డు బాలకృష్ణ,మీనారెడ్డి, చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి,యూత్ ఒంటెపాక వినయ్, బొంగరాల నరేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లందు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి

# నీటిపారుదల శాఖ సమీక్ష సమావేశం

**మహబూబాబాద్ జనవరి 17 సూర్య న్యూస్:** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు కి బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం ఈ ప్రాంతంలో నివసించే ప్రజలంతా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారు. బయ్యారం ప్రాంతానికి ప్రధాన నీటి వనరులైన బయ్యారం పెద్ద చెరువు ద్వారా మండలంలో 15 వేల ఎకరాలు సాగు అవుతుందని, రెవెన్యూ రికార్డ్ ప్రకారం 7200 ఎకరాలు బయ్యారం చెరువు అలుగు ద్వారా గార్ల మండలం సాగు అవుతున్నదని బయ్యారం చెరువు మొత్తం కూడా వర్షం నీటితో నిండుతున్నదని, ఒక్క పంట కూడా పండే పరిస్థితి లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా పుట్టాల భూపతి వద్ద పెద్ద వాగుకి 15 కి.మీ లిఫ్ట్ చేస్తే నేరుగా పంది పంపుల వాగు ద్వారా బయ్యారం పెద్ద చెరువు లోకి నీరు చేరుతుందని దీన్ని అతి తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చని తెలిపారు. బయ్యారం చెరువు అలుగుని మూడు ఫీట్లు ఎత్తు పెంచి లోపల ఉన్న పూడిక సుమారు రెండు మీటర్లు తీసి లింగగిరి వద్ద లిఫ్ట్ నిర్మాణం చేసి తులారం ప్రాజెక్ట్ కు నీటిని తరలించవచ్చని అంతేకాకుండా పందిపంపుల వాగు పైన అనేకమైన చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండబడిన అన్నీ చెరువు కుంటలను



నింపినట్లయితే మండలం లోని 100 గ్రామాల రైతులకు సంబందించిన భూములు రెండు పంటలు పండించవచ్చని అన్నారు. అలాగే మహబూబాబాద్ మండలం లో కంబాలపల్లి చెరువు ద్వార బయ్యారం మండలంలో గౌరారం గ్రామంలో 1964 ఆనకట్టను నిర్మించినారని ఆ ఆయకట్టులో కంబాలపల్లి చెరువు అలుగు నీరు మరియు తులారం ప్రాజెక్ట్ అలుగు నీటితో నిండి దీని ద్వారా ఉప్పలపాడు గ్రామపంచాయతి లోని సుమారు వెయ్యి ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో నెలంచ వాగు పైన చెక్ డ్యామ్ ను నిర్మించి ఆ నీటిని కాలువ ద్వారా కంబాలపల్లి చెరువుకు మళ్లించారని ఆ నీరు కేవలం 10 శాతం మాత్రమే కంబాలపల్లి చేరువులోకి వస్తున్నదని మిగిలిన 90 శాతం నీరు గోవిందాపురం చెరువు నిండి పాఖాల వాగులో వృదాగా పోతుందని కాబట్టి నెలంచ వాగు నీటిని పూర్తి స్థాయిలో కంబాలపల్లి చేరువుకి మళ్లీస్తే కంబాలపల్లి చెరువు మరియు తులారం ప్రాజెక్ట్ అనుసందానం చేసినట్లయితే గౌరారం, బాలాజీ పేట ఉప్పలపాడు వెంకట్రాం పురం గ్రామపంచాయితి రైతులకు రెండు పంటలు పండే అవకాశం ఉన్నదని తెలియజేశారు. దాంతో పాటు తులారం ప్రాజెక్ట్ ఎత్తు కూడా సుమారు 3 మీటర్లు పెంచి తూములు నిర్మించాలని, గతంలో మహబూబాబాద్ మండలం లోని పాత రెడ్యాల వద్ద పాకాల వాగు పైన గతంలో చెక్ డ్యామ్ నిర్మించి కాలువ ద్వారా గడ్డిగూడెం, జమాండ్లపల్లి భూములకు నీరిస్తూ బయ్యారం మండలంలోని రామలింగప్పా, కుమ్మరికుంట చెరువుకు నీరు వచ్చే విధంగా కాలువ నిర్మాణం జరిగింది కాని కాలువలు సరిగ్గా లేక రామలింగప్పా చెరువుకు నీరు అందక గొల్లగూడెం, నాగారంతండా, నర్సతండా, మాన్యతండా రైతులు ప్రతి సంవత్సరం నష్ట పోతున్నారని కావున ఈ కాలువకు రెండు వైపులా గైడ్ వాల్ మరియు కల్వర్ట్ నిర్మించాలని కోరారు. పై విషయాలపై నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు గారు, ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు సానుకూలంగా స్పందించారు అతి త్వరలో ఉన్నతధికారులతో పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు,మందాటి శ్రీను,కేస నీరంజన్ తదితరులు పాల్గొన్నారు.

### దేవి రెడ్డి వెంకటకృష్ణారెడ్డి...

# జన్మదిన వేడుకలు

**విడవలూరు జనవరి 17 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ముదివర్తి గ్రామంలో దేవి రెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు 88వ జన్మదిన వేడుకలు



జరిపారు ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి, బాణాసంచా పేల్చి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో ఎస్.కె రఫీ మాట్లాడుతూ మా పెద్దాయన 88వ జన్మదిన వేడుకలు సందర్భంగా మేము కేక్ కటింగ్ చేసి ఎప్పుడు సంతోషంగా ఉండాలని ఇంకా మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాను మాకు ఎప్పుడూ తోడుగా ఉంటూ మమ్మల్ని వెన్నంటు నడిపిస్తున్న మా పెద్దాయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానుఈ కార్యక్రమంలో ఎస్కే రఫీ, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి,బెజవాడ గోవర్ధన్ రెడ్డి , సత్తివోలు సత్యం రెడ్డి, సత్యం పొన్నలూరు పురంధర్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్ లోని కార్యాలయాలు

# రేపు స్వచ్ఛత దివస్‌ను పాటించాలి

### ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు

**కర్నూలు జనవరి 17 సూర్య న్యూస్** కలెక్టర్ కాంప్లెక్స్ లోని అన్ని కార్యాలయాలు రేపు స్వచ్ఛత దివస్ ను పాటించి తమ కార్యాలయాలను శుభ్రపరచు కోవలసిందిగా ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం సాయంకాలం కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్యాలయాల అధికారుల సమావేశాన్ని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు నిర్వహించారు. రేపటినుండి ప్రతినెల మూడవ శనివారం రోజును స్వచ్ఛత దివస్ గా పాటించవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల



మేరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ఇచ్చే మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో అన్ని ప్రాంతాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించినందున కలెక్టరేట్ కాంప్లెక్స్ లో గల అన్ని కార్యాలయాలు ఎల్లప్పుడు తమ కార్యాలయాలు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగాకోరారు. అవకాశమున్న కార్యాలయాలు పూల మొక్కలను పెంచుతూ పరిసరాలను సుందరంగా ఉంచుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశానికి పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసులు , జిల్లా కోపరేటివ్ అధికారి రామాంజనేయులు , ఇన్చార్జి చీఫ్ ప్లానింగ్ అధికారి భారతి మరియు ఇతర కార్యాలయాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్య పడకండి–అండగా నేనుంటా..

### పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### ప్రభుత్వ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం...సూపర్ సిక్స్ కాదది...డూపర్ సిక్స్

### కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆలూరు ఎమ్మెల్యే బి. విరుపాక్షి

**ఆలూరు (రూరల్) జనవరి 17 సూర్య న్యూస్:–** కార్యకర్తలు అధైర్య పడరాదని వారందరికీ అండగా నేనుంటానని ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం



ఆలూరు మండల కేంద్రంలోని స్థానిక ఉమా కళ్యాణ మండపంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్, వికలాంగ విభాగపు జిల్లా అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి, జిల్లా కార్యదర్శి చిన్న ఈరన్న, నూతనంగా ఎన్నిక కాబడిన ఆలూరు వైకాపా కన్వీనర్ కురువ మల్లికార్జున, హొళగుంద మండల కన్వీనర్ షఫీవుల్ల,ఆలూరు ఎంపీపీ రంగమ్మ, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఉమా కళ్యాణ మండపం వరకు ర్యాలీగా బయలుదేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ వైకాపా పార్టీలో కార్యకర్తలకు అండగా పార్టీ అధిష్టానంతో పాటు పార్టీ ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి కూడా అంతే బాధ్యతగా కార్యకర్తలకు న్యాయం చేకూరేలా అండగా ఉన్నారని, అలాంటప్పుడు ఏ ఒక్కరూ కూడా కూటమి ప్రభుత్వానికి భయపడే అవసరం లేదని భరోసాను కల్పించారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు గడుస్తున్న నేపథ్యంలో కొంతమంది కూటమి నాయకులు కొందరు వైకాపా కార్యకర్తలకు భయబ్రాంతులకు గురిచేస్తూ పోలీసు కేసులు కూడా పెట్టారని అయితే వారందరినీ ఎమ్మెల్యే విరుపాక్షి విడిపించారని, అందుకే తామంతా వైకాపా లోనే కొనసాగుతున్నట్లు కొందరు నాయకులు తెలిపారు.

### కష్టపడ్డ వారికి పార్టీలో గుర్తింపు – ఆలూరు ఎమ్మెల్యే బి.వీరుపాక్షి

వైకాపా పార్టీలో కార్యకర్తలకు అండగా తాను ఉంటానని కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు గుర్తింపునిస్తుందని ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. ఈ గుర్తింపులో భాగంగానే సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు పార్టీ అధిష్టానం



అలాగే వైకాపా అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ను ఇచ్చి తనకు నేడు బాధ్యతను అప్పగించారని అన్నారు. అదేవిధంగా పార్టీలో కష్టపడ్డ వారికి ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందని, ఏ ఒక్కరు కూడా అధైర్య పడకుండా పార్టీలో మునుపటి మాదిరిగానే పని చేయాలని ఈ విధంగా పనిచేసిన వారికి నేడు జిల్లా మహిళా అధ్యక్షులుగా మొలగవల్లి శశికళ కృష్ణమోహన్, వికలాంగుల విభాగపు అధ్యక్షులుగా మొలగవల్లి రామాంజనేయులు, సామాన్య కార్యకర్త స్థాయి నుండి మండల స్థాయి నాయకుడిగా ఉన్న మాజీ కన్వీనర్ చిన్న ఈరన్నను జిల్లా కార్యదర్శి గాను, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్కే గిరి లతోపాటు గతంలో పార్టీకి ఎనలేని సేవలందించిన వారికి గుర్తింపునిస్తూ ఆలూరు మండల వైకాపా కన్వీనర్ గా కురువ మల్లికార్జున లతో పాటు ఇతరులకు కూడా పార్టీ పదవులను ఇచ్చి గుర్తుంకునిచ్చిందని, వారికి ముందుగా తమ వంతుగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యకర్తలు అధికారం లేదని కూటమి ప్రభుత్వపు నాయకుల ఒత్తిడికి లోను కాకుండా కష్టకాలంలోనే పార్టీకి అండగా ఉండి పని చేసిన వారికి మరిన్ని పదవులను ఇచ్చి వారికి తోడుగా ఉంటుందని అంతేకాకుండా వారందరికీ ఎలాంటి కష్టం వచ్చినా నియోజకవర్గంలోనే మొదటి వ్యక్తిగా తాను కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎదురొడ్డి నిలుస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం కేవలం అబద్దాలతో గెలిచారనే ఎన్నికలలో వారు ఇచ్చిన హామీలను ఇప్పటిదాకా నెరవేర్చలేదని ఎద్దేవ చేశారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ కాస్త డూపర్ సిక్స్ అయ్యిందనీ, ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన తల్లికి వందనం, ఉచిత సిలిండర్ ,నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్,18 సంవత్సరాలు దాటిన వారికి 15 వందల రూపాయలు, అంటూ విద్యుత్తు చార్జీలను ఏకంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, మోసం దగాతో పదవి



ఎక్కిన చంద్రబాబు తిరుమల తిరుపతి పవిత్ర దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి లో ఆపశృతి ద్వారా 6 మంది భక్తుల ప్రాణాలు హరించారని, అలాగే తిరుమల లడ్డు విషయంలో వైకాపా పై బురద జల్లిన వారు నేడు తిరుమలలో జరుగుతున్న ఘటనలపై ఏం సమాధానం చెబుతారో చెప్పాలని, సనాతన ధర్మం అంటూ వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పవిత్ర తిరుమలను నాశనం చేస్తున్నారని వీటన్నిటికీ రాబోయే జమిలి ఎన్నికలే సమాధానం చెబుతాయని అన్నారు. అదేవిధంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ మాట్లాడుతూ తాము పార్టీలో చేరిన అనతి కాలంలోనే పార్టీ తనను గుర్తింపునిస్తూ జిల్లా బాధ్యతలు ఇవ్వడం తమపై మరింత బాధ్యత ను పెంచారని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకి గడ్డుకాలంలోనే పనిచేస్తే వారికి భవిష్యత్తులో మరెంతో మంచి జరుగుతుందని కార్యకర్తలకు చైతన్యపరిచారు. అదేవిధంగా జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తాను త్వరలోనే ఆలూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మహిళలతో పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ తనకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పలు క్యాడర్లలో ఉన్న నాయకులతో పాటు, కమ్మరిచేడు శ్రీధర్ రెడ్డి, పెట్రోల్ బంక్ కిషోర్ ,అరికేరా వీరేష్, ఆలూరు ఎంపీటీసీ భాస్కర్ నాయుడు, ఏం పెద్ద హొత్తూరు ఎంపీటీసీ దేవేంద్ర, ముద్దనగేరి సర్పంచ్ దేవి రెడ్డి, జనార్ధన్, జిల్లా వైస్ చైర్మన్ బావ కురువ శేషప్ప,మరకట్టు ఎల్లప్ప, బర్నే పెద్దయ్య, ఆలూరు భాష, ఇతర మండలాల కన్వీనర్ లు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది మహాకూటమి ప్రభుత్వమా లేక

# జూదాల కూటమి ప్రభుత్వమా..!

**జూదాల నిలయంగా నందిగామ నియోజకవర్గం**

**అధికార పార్టీ కనుసన్నల్లో నందిగామ నియోజకవర్గంలో యదేచ్ఛగా సాగిన కోడిపందాలు,జూదాలు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 17 సూర్య న్యూస్ :** సంస్కృతి సంప్రదాయాల పేరుతో గ్రామీణ ప్రాంత ప్రజలను జూదాలు రొంపులకు దించుతున్న అధికార పార్టీలు.కొత్త ప్రభుత్వం



వచ్చి దాదాపు 6 నెలల అయినా ప్రజలకు రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వం వారిని ఆర్థికంగా నష్టపరుచుటకు జూదాల సంస్కృతిని పెంచి పోషిస్తుంది అని నందిగామ నియోజకవర్గ %దీూ్రా% పార్టీ ఇంచార్జ్, ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాయకూటమీ,అవలంబిస్తున్నటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేక0గా శుక్రవారం ఎంపీటీసీ ఉదయ్ కిరణ్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయా కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 7 నెలల అవుతున్నప్పటికీ నియోజకవర్గంలో ఇప్పటికీ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు రాలేదని కానీ కీసర గండేపల్లి నందిగామ తదితర ప్రాంతాలలో అధికార పార్టీ నాయకులు హైకోర్టు ఉత్తర్వులను సైతం తుంగలో తొక్కి పెద్ద పెద్ద బరులు వేసి ఎదేచ్ఛగా కోడిపందాలు ,గుండాట, పేకాట క్యాసినో వంటి జూదాలను నిర్వహి0చారు అని ఆయన తెలిపారు.ఇప్పటికే గ్రామీణ ప్రాంత యువత గంజాయి మత్తులో తమ యొక్క జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటుంటే వారిని కాపాడాల్సిన ప్రభుత్వం వారు కఠినమైన చర్యలు తీసుకోకపోగా జూదాలు, కోడిపందాల విష సంస్కృతికి బానిసలను చేస్తుందని ఉదయ్ ఆవేదన వ్యక్తం చేశారు. నందిగామ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు ప్రజలు త్రాగటానికి త్రాగునీరు లేక సరైనటువంటి మౌలిక వసతులు లేకుండా అంధకారంలో ఉండి అవస్థలు పడుతుంటే వారి యొక్క సమస్యలు తీర్చి అభివృద్ధి వైపుగా తీసుకొని వెళ్లవలసిన ప్రభుత్వాలు ఇలా జూదాల ముసుగులో వారి జీవితాలను ఇంకా చిన్న బిన్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఓట్లు వేసి గత ప్రభుత్వాన్ని కాదు అని ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకుంది దీనికొరకా అని ప్రశ్నించారు. సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షకులు ఎక్కడ? సాంప్రదాయ పండుగలను జూదాలు పండుగలుగా మార్చి సాంస్కృతిని, భావాజాలాన్ని ఈ విధంగా కళ్లెదురుగా నష్టపరుస్తుంటే, అవమానిస్తుంటే సాంప్రదాయవాదులు ఎటు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. మతం పేరుతో ప్రజల మధ్య విభజన తెచ్చే పార్టీలు ఇకనైనా కళ్ళు తెరిచి సాంప్రదాయాల ముసుగులో జరుగుతున్న ఇలాంటి సంఘటనలు అరికట్టేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో భవిష్యత్తులో నందిగామ నియోజకవర్గ జూదాల నిలయంగా మారుతుందని ఉదయ్ అన్నారు. పోలీసుల డ్రోన్ల పర్యవేక్షణ ఎక్కడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి కోడిపందాలు అరికట్టడం కోసం గౌరవనీయ డీజీపీ గారి ఆదేశాల మేరకు పోలీసుల వారు నిర్వహించిన డ్రోన్ల పర్యవేక్షణ ఎక్కడికి వెళ్లిందని ఉదయ్ ప్రశ్నించారు. ఏసీ పి సుమోటోగా తీసుకొని నిర్వాహకుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని నందిగామ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా సుమోటో గా పరిగణించి వివిధ ప్రాంతాలలో కోడిపందాలు, జూదాలు, క్యాసినో నిర్వహించిన నిర్వాహకుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉదయ్ కిరణ్ విజ్ఞప్తి చేశారు.నిర్వాహకుల మీద సెక్షన్ 10 ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 మరియు సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం 1960 ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి తప్ప ప్రజలను వారి ఆలోచనలను తప్పుడు మార్గంలో తీసుకొని వెళ్లే విధంగా ఉండకూడదని ఉదయ్ కిరణ్ తెలిపారు.

# పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తిస్తాం

**జిల్లా అధ్యక్షురాలు వైసీపీ ఇన్చార్జ్ ఉషశ్రీ చరణ్**

**సోమందేపల్లి జనవరి 17 సూర్య న్యూస్ :** వైఎస్సార్ సీపీ బలోపేతానికి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఇస్తామని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు, నియోజకవర్గ








సమన్వయకర్త ఉషా శ్రీ చరణ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రమైన సోమందేపల్లి లోని శివా నగర్ లో పార్టీ వార్డు కమిటీ ను ఎన్నుకున్నారు. బూత్ కన్వీనర్ గా బాబా వలి అదే విధంగా వార్డు అధ్యక్షుడిగా ఉపేంద్ర, ఉపాధ్యక్షుడిగా గణేష్, యువజన అధ్యక్షుడిగా గోవింద రాజులు, రైతు విభాగం సంజీవ రాయప్ప, సోషియల్ మీడియా విభాగం ఆది మూర్తి, చేనేత విభాగం వెంకటేశులు, మైనార్టీ అధ్యక్షుడిగా రఫీక్, బీసి సెల్ శ్రీరాములు, ప్రచార విభాగం మారుతి, పంచాయతీ రాజ్ తిమ్మారెడి, గ్రీవెన్స్ సెల్ నరసింహులు ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజేంద్ర, జెడ్పీటీసీ అశోక్, స్థానిక నాయకులు లక్ష్మి నరసింహ, తిప్పన్న, లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరదలు కలిసిన కౌన్సిలర్ వెల్లాలా మహమ్మద్ గౌస్

**ప్రొద్దుటూరు జనవరి 17సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైసిపి పార్టీ నుండి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలవడం



జరిగింది. ఈమధ్య జనసేన పార్టీలో చేరిన వెల్లాల మహమ్మద్ గౌస్ అలియాస్ కంకర్ గౌస్ కూటమిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# రెవిన్యూ పరమైన అర్జీలను అయ్యే విధంగా చర్యలు

**: జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 17సూర్య న్యూస్:** రాజమండ్రి స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం లో భాగంగా ఎక్కువ మొత్తంలో రెవిన్యూ పరమైన అంశాలపై అర్జీలను స్వీకరించడం, పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాల్సింది ఉందన్నారు. వీటిలో ఎక్కువగా ఐదు కేటగురిలకి చెందిన అర్జీలు ఉన్నాయని వాటిలో మ్యుటేషన్లపై రెవెన్యూ ఫిర్యాదులు : 1079 , రెవెన్యూ రికార్డులలో నమోదుల ఆదాయ సవరణ-879 , ఎస్ ఎల్ ఏ సర్టిఫికేట్లు (రెవెన్యూ) 835, ఆర్ వో ఆర్ డేటాలో దిద్దుబాట్ల కోసం రెవెన్యూ అభ్యర్థన -334 , రెవెన్యూ ఉద్యోగుల సేవా సమస్యలు ఇంక్రిమెంట్ల మంజూరు/ప్రమోషన్ కోసం అభ్యర్థన/మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరు కోసం అభ్యర్థన - 319 ఉన్నాయని పేర్కొన్నారు. పలు అర్జీలు పరిష్కరం కొరకు తిరిగి తెరవడం జరిగిందని వాటిలో రెవెన్యూ రికార్డులలో రెవెన్యూ సవరణల నమోదులు-15 , ఉద్యోగులపై ఫిర్యాదుదారులు - 12 , సర్టిఫికెట్ల జారీ




జాప్యం 7 ,సేకరించిన భూమికి పరిహారం చెల్లించకపోవడం-8 భూసేకరణపై చర్య -7 ఉన్నాయన్నారు. రెవిన్యూ డివిజన్ అధికారి ప్రతి రోజు కనీసం ఒకసారైనా తహసిల్దార్ వారీగా అర్జీల పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలు పై సమీక్ష నిర్వహించాలన్నారు. సీఎంవో , మంత్రులు, రాష్ట్ర స్థాయి లో వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార విధానం లో రెవెన్యు అధికారులు పాత్ర కీలకం అన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముదు మాట్లాడుతూ, సమస్య పరిష్కారం కోసం వొచ్చే వారిలో ఎక్కువ మంది పెద్ద వారు రావడం జరుగుతుందని, వారితో ఆప్యాయత తో కూడి వ్యవహరించడం వల్ల సమస్య తీవ్రత తగ్గడం తో పాటు పరిపాలన యంత్రాగం పై గౌరవం కలిగే అవకాశం ఉంటుందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కల్పించడంలో క్షేత్ర స్థాయిలో తహసీల్దార్లు వ్యవహరించే తీరు ముఖ్యం అన్నారు. ఆర్డీవో అధ్వర్యంలో మండల వారీగా ఫిర్యాదులు పరిష్కార విధానం పై ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి,ఆర్డీవోలు ఆర్ కృష్ణనాయక్,రాణి సుస్మిత, ఏవో ఆలీ,తహశీల్దార్లు,కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేణురెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన

# వైసిపి నాయకులు



**హిందూపురం జనవరి 17సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండల నాయకులువై ఎస్ ఆర్ పార్టీ జిల్లా కార్యదర్శి పులమతి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పురం నియోజకవర్గం ఇంచార్జి దీపికా వేణురెడ్డి ని శుక్రవారంమర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి కొత్తపలి శ్రీనివాసరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రమేష్ రెడ్డి, కొత్తపల్లి శ్రీరామ రెడ్డి, నాగేపల్లి శివారెడ్డి, అదిరామరెడ్డి, సమీఉల్లా, జబిఉల్లా, శనివారం రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోడిపల్లి రుద్రప్ప, లక్ష్మి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

**రాజమహేంద్రవరం (సిటీ )జనవరి 17సూర్య న్యూస్:** రాజమండ్రి లో స్థానిక ఆర్టిసి డిపోలో 16,17 తారీకు జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ఈరోజు





అవగాహన సదస్సు ఆర్టీసీ డిపోలో జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుబ్బరాజు (జిల్లా అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత గూర్చి అవగాహన కల్పిస్తూ పలు సూచనలు సలహాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు (ట్రాఫిక్ డిఎస్పి), కుమారి షర్మిల అశోక (జిల్లా ప్రజా రవాణా అధికారి) శ్రీమతి షేక్ షబ్నం రాజమహేంద్రవరం డిపో మేనేజర్ అజయ్ బాబు రాజమహేంద్రవరం డిపో అసిస్టెంట్ మేనేజర్-ట్రాఫిక్ ఆర్టీసీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆర్టీసీ సిబ్బంది ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

## బీసీ,ఈ.బీ.సీ మరియు కాపు కులాల లబ్ధిదారులకు...

# బ్యాంకు అనుసంధానంతో సబ్సిడీ రుణాలు

**జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం**

**కార్యనిర్వాహన సంచాలకులు ఎస్.జాకీర్ హుస్సేన్**

**కర్నూలు బ్యూరో జనవరి 17 సూర్య న్యూస్:** జిల్లాలోని బీసీ,ఈ.బీ.సీ మరియు కాపు (కాపు, బలిజ, ఒంటరి,తెలగ)కులాల లబ్ధిదారులకు బ్యాంకు అనుసంధానంతో సబ్సిడీ రుణాలు అందజేస్తున్నట్లు కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం కార్యనిర్వాహణ సంచాలకులు ఎస్.జాకీర్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అర్హత కలిగిన లబ్ధిదారులు ఏపీఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు అప్లై చేసుకోవాలని సూచించామని అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల వెబ్సైటు పనిచేయునందున దరఖాస్తు చేసుకోను తేదీలను తిరిగి తెలుపుతామని ఆయన సూచించారు. అప్పటిదాకా లబ్ధిదారులు వెబ్సైట్ పనిచేస్తుందో లేదోనని పరీక్షిస్తూ ఉండాలన్నారు. ఈ విషయాన్ని అన్ని మండల అభివృద్ధి అధికారులకు, మరియు మునిసిపల్ కమిషనర్లకు కూడా తెలపటం జరిగిందన్నారు.

## స్థానిక దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయం వద్ద

## 50 కేజీల పులిహోర భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ

**బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో**

**తూర్పుగోదావరి /గోకవరం జనవరి 17సూర్య న్యూస్:** విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గత కొన్నేళ్ళుగా ప్రతి శుక్రవారం స్థానిక దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయం వద్ద 50 కేజీల పులిహోర, డ్రైవర్స్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయం, అలాగే గాదేలపాలెం గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, ఏజెన్సీ దేవీపట్నం మండలం ఇందుకూరు పేట



గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయం వద్ద పులిహోర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేస్తున్నారు. శుక్రవారం కూడా యధావిధిగా ఆయా ఆలయాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామస్థులు, భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని, రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం దేవాలయాల వద్ద సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, దేవి చౌక్ కమిటీ సభ్యులు, సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణపై...

# పోలీసులు చర్యలు

**మంత్రాలయం జనవరి 17 సూర్య న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం సిఐ రామాంజులు ఎస్సై పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ రహదారిలో ఉన్న వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టిన బోర్డులను వస్తువులను తీసివేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది దగ్గరుండి వాహన దారులను దుకాణ యజమానులను హెచ్చరించి అపరాధ రుసుం విధించారు. రోడ్డు పై అడ్డదిడ్డంగా ఉంచిన ద్విచక్ర వాహనాలకు ఫైన్లు వేశారు. ఈ విధంగా మరోసారి రోడ్డు





పై అడ్డంగా ఉంచరాదని ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు రమణ కానిస్టేబుల్ పరమేష్ సోమశేఖర్ జమీర్ హోం గార్డు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటికి పైగా సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ

# చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**సభ్యత్వం చేయించుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 17 సూర్య న్యూస్:** కోటికి పైగా సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఇదొక నూతన అధ్యాయమన్నారు. మనమంతా పసుపు సైనికులమని, పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మనం విప్లవాత్మక అడుగులు వేస్తున్నామన్నారు. ఈ క్రమంలో కార్యకర్తలకు ప్రమాద బీమాను



రూ.5 లక్షలకు పెంచుతూ యూనైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్‌తో పార్టీ ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషించదగిన విషయమన్నారు. విశ్వ విఖ్యాత నటులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిదని పేర్కొన్నారు. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారిందని వ్యాఖ్యానించారు. సభ్యత్వం తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక పండగలా నిర్వహించారని ప్రశంసించారు. ఊరూవాడా జై టీడీపీ నినాదాలతో హోరెత్తించారని అన్నారు. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించామని హర్షం వ్యక్తం చేశారు. కాగా ప్రస్తుతం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలపడం శుభ పరిణామం అన్నారు. ఈ అన్న క్యాంటీన్ ల ద్వారా నిరుపేద ప్రజలకు తగు సమయానికి పెట్టడన్నం దొరుకుతొందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి పరమావధిగా తమ కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఆటో మోటార్ సైకిల్ ఢీ

## ఇద్దరికీ తీవ్ర గాయాలు



ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు



**రుద్రవరం జనవరి 17 సూర్య న్యూస్** మండలంలోని చిన్న కమ్మలూరు మెట్ట వద్ద శుక్రవారం ఆటో మోటార్ సైకిల్ డి కొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు కావడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రుద్రవరం లోని పడమటి వీధిలో నివాసముంటున్న హుస్సేన్ వలి ,సోఫియా దంపతులిద్దరూ మోటార్ సైకిల్ పై గాజులపల్లికి వెళుతుండగా గోవింద పల్లె నుండి రుద్రవరానికి వస్తున్న ఆటో చిన్న కంబలూరు మెట్ట వద్దకు రాగానే రెండు వాహనాలు ఢీకొనడం జరిగిందన్నారు . ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న భార్యాభర్తలిద్దరికీ తీవ్ర రక్త గాయాలు కాగా ఆటోలో వస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని వారు తెలిపారు.గాయపడిన వారందరినీ చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా

# ముందస్తు చర్యలు చేపడతాం

**- సర్పంచ్ చలువాది రంగమ్మ మరియు పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్**

**హొళగుంద జనవరి 17 సూర్య న్యూస్:** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మేజర్ గ్రామపంచాయతీ అయిన హొలగుంద నందు తాగునీటి సమస్యలు తలెత్తకుండా



ముందస్తు చర్యలను చేపడుతున్నట్లు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలివాది రంగమ్మ, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, మరియు సర్పంచ్ తనయుడు చలవాది పంపపతిలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామంలో ఇప్పటికే దాదాపుగా 10 లక్షల రూపాయలతో నూతన పైపులైను ఏర్పాటు చేసి గ్రామంలో తాగునీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజలు సైతం పంచాయితీకి కట్టవలసిన ఇంటి పన్నులు కొళాయి పనులు చెల్లించి రసీదులు పొందాలని సూచించారు. అంతేకాకుండా గ్రామంలో అక్రమ కొళాయి కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయని వాటిని ఇదివరకే సర్వే చేయించినట్లు, అలాగే ఈ నెల చివరిలోగా అలాంటి వారు కులాయి పనులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు పంచాయితీ ద్వారా తాము అందరి సహకారంతోపాటు ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ల సహకారంతో అభివృద్ధి పనులకు తమవంతుగా కృషి చేస్తామన్నారు.

# పట్టణంలో సామాజిక భద్రత పెన్షన్‌లు తనఖీ

**చిలకలూరిపేట జనవరి 17సూర్య న్యూస్** అర్హత లేక పోయిన తప్పుడు పత్రాలతో పించన్ పొందుతున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అర్హత ఉన్నవారికే




వివిధ రకాల సామాజిక భద్రత పెన్షన్ లు మంజూరు చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు తనఖి చేపడుతున్న అధికారుల బృందం.శుక్రవారం నాడు పట్టణంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టారు. పట్టణ పరిధిలో వివిధ అనారోగ్య సమస్యలతో పెన్షన్ పొందుతున్న 31 పెన్షన్ లను అధికార బృందం తనఖి చేశారు వారితో పాటు మున్సిపల్ కమిషనర్ పి. హరిబాబు,మున్సిపల్ రెవెన్యూ ఇనస్పెక్టర్ షేక్ అబ్దుల్ ఖాదర్, ఆయా సచివాలయల పరిధిలో ఉన్న సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనాధాశ్రమంలో

# బోయపాటి రమేష్ జన్మదిన వేడుకలు

**దేవరపల్లి జనవరి 17 సూర్య న్యూస్** నల్లజర్ల మండలం అనంత పల్లి గ్రామానికి చెందిన బోయపాటి రమేష్ జన్మదిన వేడుకలు దేవరపల్లి మండలం గొల్లగూడెం లో భారతీయ





వికలాంగుల ఆశ్రమం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా అనాథ పిల్లలకు, వికలాంగులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మిఠాయిలను పంచి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయపాటి రమేష్ మాట్లాడుతూ తమ జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేస్తున్నట్లు అలాగే ఈ సంవత్సరం కూడా అనంతపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు విందుతోపాటు , 1200 రూ విలువగల విద్యా సామాగ్రిని 400 మంది విద్యార్థులకు అందజేయడం జరిగింది అని ఆయన తెలిపారు.ఇదే నేపథ్యంలో అనాథాశ్రమంలో ఉన్నవారికి అన్నదానం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనాథాశ్రమంలో గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థుల మధ్య తమ జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం పట్ల తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని జీవితంలో ఎన్నడూ చూడలేని సంతోషాన్ని కూడా ఈ కార్యక్రమాల ద్వారా తెచ్చిపెట్టిందని బోయపాటి రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లజర్ల మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్ ,వలిరెడ్డి అర్జున్, గన్నమణి దుర్గ ప్రసాద్ , దాసు రాజా, కలం ప్రభాకర్ రావు ,ఆరేళ్ల రంగయ్య పలువురు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన

**గోరంట్ల జనవరి 17 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా విద్యార్థులు పలువురు హైదరాబాదులోని రవీంద్రభారతీ లో శుక్రవారం నిర్వహించిన నృత్య ప్రదర్శనలో అలరించారు. నృత్యాలయ నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ, వారు ఏర్పాటుచేసిన 2025 సంక్రాంతి పురస్కారాలలో భాగంగా నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ధర్మవరానికి చెందిన బాపూ బాలాజీ శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి, గోరంట్ల పెనుగొండ, ధర్మవరం, తదితర ప్రాంతాల విద్యార్థులు ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. ముఖ్యంగా పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్దగల లక్ష్మీనారాయణ కుమార్తెలు, గుర్రంపాటి హెమీష, రితిమ, గోరంట్ల ఉదయ్ కిరణ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కరావులపల్లి గ్రామానికి చెందిన మైలారం జయప్రనిత, తోపాటు 35 మంది విద్యార్థులతోపాటు బాపూ బాలాజీ కుమార్తెలు హర్ష శ్రీ, రామ లాలిత్య లు ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొని సభికులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నృత్యాలయ నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వీరేష్ యాదవ్ చేతుల మీదుగా వారికి పలువురికి నాట్య మయూరి అవార్డులు, పలువురికి నంది అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను సినీ గేయ రచయిత నిర్వాగ్న శర్మ, పలువురు రాజకీయ నాయకుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య, కీర్తనలు, శివుడు ,వినాయకుడి, పాటలకు విద్యార్థులు చేసిన నృత్య రూపకాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# రహదారి భద్రతా వారోత్సవాలు

## నెహ్రూ యువ కేంద్ర, ఎన్ ఏస్ ఏస్ , కే సి డి సి సంయుక్త ఆద్వర్యంలో మొదలైన వారోత్సవాలు

**నెల్లూరు జనవరి 17 సూర్య న్యూస్** నగరంలోని వి.ఆర్.సి సెంటర్ లో శుక్రవారం నాడు రహదారి భద్రతా వారోత్సవాలు ( ట్రాఫిక్ పై అవగాహన వాలంటరింగ్ పోలీసు) ఘనంగా




మొదలైంది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సౌత్ ట్రాఫిక్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి , ఎన్ ఏస్ ఏస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, ఎస్సై హరి కృష్ణ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎన్ ఏస్ ఏస్ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 23 వరకు ఈ భద్రత వారోత్సవాలు జరుగుతాయి అని, యువత ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి అని, అలానే ప్రజలకు అవగాహన కల్పించాలి అని ట్రాఫిక్ సమస్యలు వల్ల అనేక ఇబ్బందులు ఎదురువుతునాయి అని వీటిని అధిగమించాలని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా వాహనాలు నడపాలి, మద్యం సేవించి వాహనాలు నడపటం వల్లన అనేక సమస్యలు వస్తున్నాయి అని ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్దులును కోరారు..అనంతరం ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ యువత హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వల్లన ప్రమాదాలు నివారించవచ్చు అని అలానే మొబైల్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరం అని వీటి అన్నిటిమీద ప్రజలకు మన ద్వారా అవగాహన కల్పించాలి అని తెలిపారు.. అనంతరం ఎన్ ఏస్ ఏస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ యువత ట్రాఫిక్ నియమాలకు కట్టుబడి ఉండాలని , పెద్దవారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలి, అలానే మొబైల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదకరం అని ప్రజలకు వాలంటరీగ్ ద్వారా మీరు తెలియజేయాలని..ట్రాఫిక్ సమస్యలు ప్రజలకు వివరించాలని తెలిపారు.. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ వై కే వాలంటీర్లు బి.సతీష్ కుమార్, కవిత, ఎన్ ఏస్ ఏస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## యోగ వేమన జయంతి వేడుకలకు రెడ్డి సోదరులు, సోదరీమణులు

# తరలి రావాలి: రెడ్డి సంఘం



**హిందూపురం జనవరి 17సూర్య న్యూస్ :** ఈ నెల 19వ తేదీన ఆదివారం ఉదయం పదిగంటలకు ఆర్ అండ్ బి బంగ్లా వద్ద నుండి పురం వీధుల గుండా వేమారెడ్డి విగ్రహం %వా%.సడ్లపల్లి వరకు ఊరేగింపుగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగు తున్నది కావున పార్టీలకు హొదాలకు అతీతంగా ప్రతి ఒక్క రెడ్డి సోదర సోదరీమణులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రెడ్ల ఐఖ్యతను చాటాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్డి జిల్లా అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి, పరమేష్ రెడ్డి సుబ్బిరెడ్డి సింగిరెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి రామకృష్ణారెడ్డి ఏ ఐ ఎస్ ఫ్ విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోతుకపల్లి చంద్రశేఖర్ రెడ్డి పులకుంట నంజి రెడ్డి భయపరెడ్డి రెడ్డి సోదరులు పాల్గొనడం జరిగినది.

# గంగాసాగరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**చిత్తూరు జనవరి 17సూర్య న్యూస్** చిత్తూరు శివారు ప్రాంతం గంగాసాగరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున ఆగివున్న టిప్పర్‌ను ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది.ఈ ప్రమాదంలో బస్సులోని నలుగురు ప్రయాణికులు అక్కడిక్కడే




మృతి చెందారు. మరో 13 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను వేలూరు సీఎంసీ, నరివి ఆస్పత్రులకు తరలించారు.ట్రావెల్స్ బస్సు తిరుపతి నుంచి మధురై వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం 20 అడుగులు జారుకుంటూ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలోని కరెంట్ పోల్‌ను బస్సు ఢీకొట్టింది. కరెంటు పోల్ బస్సులోకి చొచ్చుకుపోవడంతో.. నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.

## ప్రతినెల మూడవ శనివారం జిల్లా అంతా...

# స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించాలి

**:జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**నెల్లూరు జనవరి 17సూర్య న్యూస్ :** ప్రతినెల మూడవ శనివారం జిల్లా అంతా స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులకు సూచించా రు. శుక్రవారం జిల్లా అధి కారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛతా కార్యక్రమాలపై చేపట్టవలసిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధా న్య తిస్తుందని ప్రతి మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్ కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా భాగస్వాములు అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ,పట్టణాలలో వీధులను, డ్రైనేజీలను, త్రాగునీటి వనరులను, ఓహెచ్ఎస్ఆర్లను శుభ్రపరచడం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే మంజూరు చేసిన సోక్ పిట్లపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ గ్రౌండ్ అయ్యేవిధంగా చూడాలని డ్వామా అధికారులకు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలపై ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయాలన్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా,గ్రామీణాభివృద్ధి,డ్వామా,వైద్య ఆరోగ్య శాఖ ,మునిసిపల్ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర వహించాలని, ప్రజలను,ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి శాఖలో ఈ కార్యక్రమాలను సమన్వయ పర్చడానికి ఒక నోడల్ అధికారిని నియమించామాన్నారు. వీ ర్ సి సెంటర్ నుండి శనివారం ఉదయం ర్యాలీ.శనివారం ఉదయం నెల్లూరు వి ఆర్ సి సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించి,మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తారు.వీఆర్సీ సెంటర్లో జరిగే ర్యాలీలో జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.

## మల్లన్న సేవలో జనసేన పార్టీ విశాఖ దక్షిణ

# ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 17 సూర్య న్యూస్ :** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను జనసేన పార్టీ విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గురువారం దర్శించుకున్నారు.



దర్శనార్థం వచ్చిన వారికి స్థానిక జనసేన పార్టీ నాయకులు రౌతు అశోక్ కుమార్ జనసేన పార్టీ (శ్రీశైలం)ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి జనసేన పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ స్వామి అమ్మవార్ల జ్ఞాపిక ను బహూకరించారు. జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పై శ్రీశైల సమేత శ్రీ భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అనంతరం స్థానిక జనసేన నాయకులు రౌతు అశోక్ కుమార్ జనసేన పార్టీ అభివృధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు జనసేన పార్టీ నాయకులు దాసరి విక్రం దాస్, జెడ్డా దేవరాజ్, మంత్రు నాయక్, జయంత్ ఆచారి,దేవయ్య, మణికంఠ, రవి ఆచారి, పాల్గొన్నారు.

## శ్రీరంగరాజుపల్లిలో పర్యటించిన

# మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్

**పరిగి జనవరి 17సూర్య న్యూస్** మండలంలోని శ్రీరంగరాజుపల్లి గ్రామం లో మాజీ మంత్రి, శ్రీసత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కే. వి. ఉషాశ్రీచరణ్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని



పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గుడ్ మార్నింగ్ అంటూ ప్రజలతో మమేకమై కాఫీ త్రాగుతూ ప్రజలందరినీ పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ నరసింహమూర్తి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్వీఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు కప్ అందజేత

**మిర్యాలగూడ టౌన్ జనవరి 17 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం గౌట్ కాలేజీ గ్రౌండ్ నందు గత ఆరు రోజులుగా ఎన్వీఆర్ క్రికెట్ కప్ నియోజవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి మిత్ర బృందం ద్వారా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో భాగంగా ఫైనల్లో సి బి కే వర్సెస్ ఎన్వీఆర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఇరుజట్లు పోటాపోటీగా ఆడి చివరికి సి బి కే జట్టు మొదటి విజేతగా నిలవడం జరిగింది. ద్వితీయ విజేతగా ఎన్వీఆర్ 11 గ్రౌండ్ టీం బహుమతి అందుకుంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మిత వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు గుమ్మిత నవీన్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్



ఆఫ్ ద సిరీస్ లను వారి సొంత ఖర్చుతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఇవ్వడం జరిగింది.వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.వి.ఆర్ ఫౌండేషన్ అధినేత నూకల వేణుగోపాల్ రెడ్డి,డిసిసి జనరల్ సెక్రెటరీ చిలుకూరి బాలకృష్ణ,కౌన్సిలర్లు రవి నాయక్,జానీ పాషా, ముదిరెడ్డి నర్సిరెడ్డి ,గౌట్ హై స్కూల్ హెడ్ మాస్టర్ దిరావత్ ధర్మానాయక్,ఇన్చార్జీలు ధీరవత్ రమేష్ నాయక్, ఆంగోత్ చక్రి నాయక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, ఫౌండేషన్ సభ్యులు ఆడోత్ అశోక్ నాయక్ ,గడగోజు ఆశోకచారి,గుడిపాటి కృష్ణ , మహేశ్వరపు అనిల్ కుమార్, ధనావత్ నాగు నాయక్, దాసరి భీమేష్, కొమ్ముకోటి , ఎస్.కె మస్తాన్,సింగం శ్రీధర్, నాయిని లక్ష్మణ్,ప్రశాంత్, మహేష్ ,గని,నాని,రవి,నవీన్ , రమేష్,రేవంత్,మనోజ్, శేరియాజ్,మనీ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.


సూర్య



## రక్తదానం చేయండి

# ప్రాణదాతలు కండి

**తనకల్లు** : కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, బుడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కళామతల్లి




ముద్దుబిడ్డ నటసార్వభౌముడు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నేడు ఉదయం 9 గంటలకు మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అన్న పూలమాలలు వేసి ఘన నివాళి అర్పిస్తారు. అనంతరం పి వి ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అన్న ఆధ్వర్యంలో జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొంటారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు, నియోజవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు పంచాయతీ బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జిలు క్లస్టర్ ఇంచార్జిలు సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తనకల్లు హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# గుర్తుకొస్తున్నాయి..!

### 25 ఏళ్లనాటి అనుభవాలు పంచుకున్న మిత్రులు

### బాలురు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కలయిక

**బత్తలపల్లి :** అందరి కళ్లలో చెప్పలేని ఆనందం. చిన్ననాటి మిత్రులను కలుసుకున్న వారి ఆనందానికి అవధుల్లేవు. అందరూ కుటుంబ సమస్యలు, ఇతరత్రా ఇబ్బందులు,




తారతమ్యాలు అన్నీ మరిచిపోయారు. అప్యాయంగా పలకరించుకున్నారు. ఆత్మీయంగా ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటూ చిన్ననాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 1999–2000లో పదవ తరగతి బ్యాచ్లో 120 మంది విద్యార్థులు చదువుకోగా, వారిలో 100 మంది శుక్రవారం గుండా కళ్యాణమండపంలో ఆత్మీయ కలయిక నిర్వహించుకున్నారు. సంక్రాంతి సెలవులకు సుదూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చిన వీరందరూ శుక్రవారం బత్తలపల్లిలో సమావేశమై చిన్ననాటి కబుర్లతో ఆనందోత్సహాల మధ్య రోజంతా గడిపారు. ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంతో ఆనందంగా గడిపారు. ప్రతీ ఏటా స్నేహితులందరం కలసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఒకరి కష్టాల్లో మరొకరు పాలుపంచుకునే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో జె.నారాయణస్వామి, బత్తల రవికుమార్, ముల్లగూరు చిరంజీవి, రాగి నారాయణస్వామి, జొన్నలగడ్డ రంగనాయుడు, గుమ్మలకుంట కాకి సురేష్, బోయపాటి రాము, పొత్తూరు వెంకటరమణ, జాంపుల సురేష్, జాంపుల వేణు, వీఆర్వో సందీప్, కానిస్టేబుల్ నరేష్, జ్వాలాపురం నరేష్, పోట్లమర్రి నాగార్జున, నార్సింపల్లి భాస్కర్, ఆదినారాయణ, ఎగ్ రైస్ సుభహాన్, చికెన్ దాదా, రామాపురం ప్రకాష్, హొటల్ బాబావాలి, ఆది (లారా), మాతంగి నాగరాజు, కాశప్ప తదితర మిత్రులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి జిల్లాలో 19 కేంద్రాల్లో...


# నవోదయ ప్రవేశ పరీక్ష



**కొత్తచెరువు :** శ్రీ సత్యసాయి జిల్లాలోని 19 కేంద్రాల్లో జవహర్ నవోదయ విద్యాలయ సమితి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప తెలిపారు. జిల్లాలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 7,987 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈనెల 18వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగా హాజరు కావాలన్నారు.

## నల్లమాడలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**నల్లమాడ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ నల్లమాడ మండలం నల్ల మాడలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మైలే శంకర్ నివాసములో శ్రీకృష్ణదేవరాయల





చిత్రపటానికి పూలమాలలు కాయ కర్పూరములకు సమర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా మండల కన్వీనర్ మైలే శంకర్ ,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మాట్లాడుతూ శ్రీకృష్ణదేవ రాయలు ముందుచూపుగల రాజు అని వారి పరిపాలనలో ప్రతి ఊరికి గుడి బడి చెరువు ఉండేవిధంగా వారి నిర్ణయాలు తీసుకున్నారని వారి పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా జీవించారని అలాగే పాలనలోబజారులో వజ్ర వైడుర్యాలు రాశులు పోసి వ్యాపారం చేసే వారిని అందుకే వారి పరిపాలనలో రాయల పాలన రతనాల పాలనగా సాగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, ఎల్ఐసి జి ఆదినారాయణ, మగ్గం శంకర, మైలే మల్లికార్జున, గంగాపురం వెంకటేశు, డీలర్ ఎం చిన్న శంకర, డ్రైవర్ అంజి, ఈశ్వరయ్య, మైలే హరి, డ్రైవర్ నరసింహులు, ఎం రవికుమార్, మైలే అశోక్ కుమార్, గాజుల ఈశ్వరయ్య, ఎస్ కేశవరెడ్డి, బేల్దారి సూరి,మణి కుమారి, బేల్దారి అంజి, రాజు,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశల పల్లకిలో అందరూ..! అర్హులు ఎందరో..?

### మొదలైన అధికారుల సర్వే కసరత్తు...ఈ నెల 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వే.. 24న ప్రభుత్వానికి తుది నివేదిక

### నాలుగు పథకాల అమలకు 26న డేట్ ఫిక్స్....ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు భాగస్వామ్యం

**మణుగూరు జనవరి 17 సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు కసరత్తు మొదలైంది. దీనితో ఆశల పల్లకిలో లబ్ధిదారులు ఉండడంతో ఎవరూ అనర్హులు.? అర్హులు ఎవరూ.? అనేది చర్చనీయాంశంగా మారింది. క్షేత్రస్థాయి మొదలుపెట్టిన ఇంటింటి సర్వేలో లబ్ధిదారులల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు సర్వేలో అనర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తే కలెక్టర్ స్థాయి నుంచి కింద స్థాయి అధికారుల వరకు చర్యలు ఉంటాయని మంత్రులు హెచ్చరిస్తున్నా నేపథ్యంలో జిల్లా అధికారులు కూడా గ్రామాల బాట పడుతున్నారు. ఈ నెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీకి అమలు చేస్తున్న క్రమంలో సర్వేలకు సంబంధించి షెడ్యూల్ జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సర్వే కు సంబంధించి కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కార్యాచరణ రూపొందించి మార్గనిర్దేశం చేశారు. గురువారం ప్రారంభమైన సర్వే ఈ నెల 20వ తేదీ వరకు






పట్టణం, గ్రామ స్థాయిలో పంచాయితీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ, హౌసింగ్ శాఖల అధికారులు బృందాలు ఏర్పడి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వేలు చేస్తున్నారు. సర్వే ప్రకారం తయారైన ముసాయిదా జాబితాలను ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి, భూ భారతి రెవెన్యూ డేటా, ఇంటింటి సర్వే, ఉపాధి హామీ కార్డుల డేటా ఆధారంగా, గ్రామ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపికను చేసి 25న పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ నెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా లబ్ధిదారులకు పథకాలు చేరువ కానున్నాయి.

### ఏప్రిల్ నెల కోటా ఆర్జిత సేవా టికెట్ల

# షెడ్యూల్ ఖరారు



**తిరుపతి జనవరి 17సూర్య న్యూస్** ఏప్రిల్ నెలలో శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్లు ఈ నెల 18న ఉదయం 10నుంచి 20వ తేదీ వరకు ఆన్లైన్లో అందుబాటులో ఉంచనున్నట్టు టీటీడీ అధికారులు వెల్లడించారు. టికెట్లు పొందిన వారు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12గంటల్లోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. శ్రీవారి కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ వంటి సేవలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా బుకింగ్ 21న ఉదయం 10గంటలకు ఆన్లైన్లో విడుదల చేయనున్నట్టు అధికారులు తెలిపారు. కాగా, శ్రీవారిని ఉత్తరద్వారం గుండా దర్శించుకునేందుకు వేలసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. బుధవారం 71,417మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, హుండీ ద్వారా రూ.3.42 కోట్ల ఆదాయం వచ్చినట్టు అధికారులు తెలిపారు.

### కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద

# తన్నుకున్న ఇరువర్గాలు

### గాయపడిన క్షతగాత్రులు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స

**కావలి జనవరి 17 సూర్య న్యూస్** ఫ్యాక్షన్ తలపించేలా కావలి ప్రభుత్వ వైద్యశాల వద్ద బోగోలు మండలం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన ఇరువర్గాలు కొట్లాట ఘటన ఒక్కసారిగా కావలి పట్టణాన్ని ఉలిక్కిపడేలా చేసింది. బోగోలు మండలం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి బైక్పై వెళ్తున్న క్రమంలో వంటేరు మాలాద్రి, వంటేరు గోపాల్, వంటేరు నరేష్ బైక్ పైన వెళ్తున్న తన్నిపోయిన శ్రీనివాస్ రెడ్డిని ఆపి మరీ దాడి చేసినట్లు సమాచారం. అయితే గాయపడిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులు కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తీసుకురాగా హాస్పిటల్ వద్ద అదే గ్రామానికి చెందిన కొంతమంది అతనిపై పిడుగులతో దాడి చెయ్యగా హాస్పిటల్ సిబ్బంది వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అయితే గత కొంతకాలంగా ఎలక్షన్ కు ముందు నుంచి ఆ గ్రామంలో వీరి మధ్య వివాదం చోటు చేసుకుంటూ ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.








### గ్రామ సభ నిర్వహించిన...

# తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**యాడికి నవంబర్ 17 సూర్య న్యూస్**









మండలంలోని హాస్పిటల్ కాలనీ రాముల గుడి వద్ద తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాస్పిటల్ కాలనీ, చౌడేశ్వరి కాలనీ, చెన్నకేశవ స్వామి కాలనీ, లాలెప్ప కాలనీలు, ఎస్సీ కాలనీలకు సంబంధించి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డికి తెలుపగా సత్వరమే పరిష్కారం లభించే వాటికి అక్కడే పరిష్కారం చూపించారు. మరికొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు. కొంతమంది ప్రజలు అడిగిన సమస్యలను సావధానంగా విని తొందరలోనే వాటికి కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పోలీసు అధికారులు సచివాలయ ఉద్యోగులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు జెసి అనుచరులు అభిమానులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# సింగనమల నియోజకవర్గంలో పాడిపంటను ప్రోత్సహించాలి

### ప్రతి మండల కేంద్రంలో ఆర్గానిక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

**సింగనమల జనవరి 17సూర్య న్యూస్** భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ముఖ్య ఉద్దేశం సింగనమల నియోజకవర్గం లో పాడి, పంటలు మరియు ప్రతి మండల కేంద్రంలో ఆర్గానిక్ పెస్టిసైడ్ కేంద్రం ఏర్పాటు చేసి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ప్రతి రైతుకూ 50 శాతం సబ్సిడీ ఇచ్చి పాడిని ప్రోత్సహించాలి. ఎరువులు, పేడ వాడటం వలన భూమి సారవంతంగా మారి ఖనిజ లవణాలు పెరిగి పంటల ఆరోగ్యకరంగా ఉంటాయి. పాడిని ప్రోత్సహించడం వలన ప్యాకెట్ పాలు నిరోధించవచ్చు. ప్యాకెట్ పాలు తాగడం వలన వాటిలో కెమికల్ ఉంటుంది. దానివల్ల మనిషి ఆరోగ్యం దెబ్బతిని జీవితకాలం తగ్గుతుంది. సింగనమల నియోజకవర్గం లో పాడిపంటను ప్రోత్సహించి,





సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఎమ్మెల్యే గారికి విన్నవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండల ఉపాధ్యక్షుడు బోయ వెంకటేష్, పుట్లూరు మండలం మాజీ ఉపాధ్యక్షులు రామిరెడ్డి నరసింహారెడ్డి, నార్పల మాజీ ఎస్సీ మోర్చ మండలాధ్యక్షుడు జంగం అయ్యప్ప మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.